నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | ఏప్రిల్ 9, 2024 | www.navatelangana.com

తాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-నెక్కొండ

ఈ వేసవి కాలంలో తాగునీటి సరఫరా విధానంలో అధికారులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ తాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయములో తాగునీటి సరఫరా ఆటంకాల వాళ్లపై గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రత్యేక అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ వేసవి తాపంతో పాటు తాగునీటి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవసరమైన చోట ప్రత్యేక మరమత్తులు, మైనరు పనులు చేపట్టడంతో పాటు ఏ ఒక్కచోట గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీలో కార్యదర్శుల పనితీరు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా మండల ప్రత్యేక అధికారి ఉషాదయాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీఓకు సూచించారు. గ్రామ పంచాయతీలో అందుబాటులోని నిధులతో మొదటి ప్రాధాన్యత నిచ్చి వినియోగించుటకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో



గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజలకు మంత్రి 'కొండా' ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్



శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ఆగమనంతో కాలం శిశిర రుతువును వీడి, వసంతరుతువులోకి ప్రవేశించినట్లుగానే, తెలంగాణ రాష్ట్రం నియంతత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడుగిడిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమరాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందని అన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని కొండా ఆకాంక్షించారు.



ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలకు పూర్తి భరోసాను ఇచ్చారు. హనుమకొండ లోని ఆయన నివాసం లో సోమవారం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పర్వత గిరి మండల నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య నాయకులు పార్టీ బలోపేతం చేయ దానికి కలిసికట్టుగా గ్రామాల్లోకి వెళ్ళి ధైర్యాన్ని నింపాలని, రానున్న ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నానని మరిచిపోవద్దని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పర్వతగిరి మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, మండల ప్రజా ప్రతినిధులు మనోజ్‌కుమార్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మహ్మద్ సర్వర్, మండల నాయకులు జితేందర్‌రెడ్డి, యుగేందర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, దుర్గారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కంబాల యాకమ్మ, ఊకల్ గ్రామానికి చెందిన కొలిపాక సాంబయ్య, విశ్వనాథపురం గ్రామానికి చెందిన అజ్మీర లచ్చమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకుల అల్లం బాలకిషోర్‌రెడ్డి రెండు కుటుంబాలకు రూ.5వేలు, ఒక కుటుంబానికి రూ.3వేల చొప్పున మొత్తం రూ.13వేలు ఆర్థికసాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు మర్రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ అధైర్యపడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాసి రాంబాబు, కందికొండ రాజకుమార్, తోట కమలాకర్, బాధావత్ కష్ణ, బాలాజీ, శీను, వెంకటేష్ సెల్వ తదితరులు ఉన్నారు.

వరంగల్ ఈఎస్ఐ ఆస్పత్రిలో అందని స్పెషలిస్టు వైద్యం

డాక్టర్ల కొరతతో కార్మికుల వెతలు
నోడల్ సెంటర్‌లోనూ సిబ్బంది కొరత
డైట్ లేక రోగులు, సహాయకుల ఇబ్బందులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత తీవ్రంగా పీడిస్తుంది. ఈ ఆస్పత్రిలో వైద్యం పొందేందుకు వరంగల్‌తో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు చెందిన 1.20లక్షల మంది కార్మికుల కుటుంబాలు వస్తుంటాయి. ఆసుపత్రిలో డైట్ (భోజనం) వసతి కూడా లేకపోవడంతో రోగులు, వారితో వుండే వారి సహాయకులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థోపెడీషియన్, గైనకాలజిస్ట్ పోస్టులు ఖాళీగా వున్నాయి. డెంటల్ డాక్టర్‌ను ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకొని సేవలంది స్తున్నారు. ఆస్పత్రిలో పలు వైద్య సేవ లందించేందుకు స్పెషలిస్టులు అవసరమున్నా 1968లో నియా మకమైన ఏడుగురు డాక్టర్లతోనే వైద్య సేవలం దించడం గమనార్హం.



ఇందులోనూ ఒక డాక్టర్ రాజీనామా చేయగా, మరో ఇద్దరు డాక్టర్లు పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. ఇంకా ఆప్తామాలజిస్ట్, ఈఎన్‌టి, రేడియాలజిస్ట్, చర్మ వ్యాధి నిపుణులు, సైకియాట్రిస్ట్‌ల వంటి స్పెషలిస్టులు అవసర మున్నారు. ఈ ఆస్పత్రి వైద్యం కోసం వచ్చే కార్మికులు డాక్టర్లు, సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైన స్పెషలిస్టులను నియమిస్తే నాణ్యమైన వైద్య సేవలందించడం జరుగుతుంది. దీనికి తోడు నోడల్ సెంటర్‌లో సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉంది.లాండ్రీ, ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయలేదు. మెడికల్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ సైతం ఏర్పాటు చేయకపోవడంతో సిబ్బంది సమస్యలను ఎదుర్కొంటున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్యులు, స్పెషలిస్టులు, సిబ్బంది కొరతను వెంటనే మంత్రి కొండా సురేఖ పరిష్కరించి రోగులకు భోజన వసతిని ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

వరంగల్ జిల్లాకేంద్రంలోని ఇఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ల తీవ్ర కొరత రోగుల పాలిట శాపంగా మారింది. 1968లో 11ఎకరాల్లో నెలకొల్పిన ఈ ఆసుపత్రి ఏడుగురు వైద్యులతోనే ప్రారంభమైంది. కొత్త డాక్టర్ పోస్టులు మంజూరు కాకపోగా, ఆ ఏడుగురు వైద్యుల్లోనే ఒక వైద్యురాలు రాజీనామా చేయగా, ఆ రాజీనామాను నేటికీ ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారు. మరో ఇద్దరు వైద్యులు ఇన్‌సర్వీస్‌లోనే పీజీ వైద్య విద్యనభ్యసిస్తున్నారు. దీంతో కేవలం నలుగురు వైద్యులతోనే ఆసుపత్రిని నడుపుతున్నారు. ప్రారంభమైన నాటి నుండి పోస్టులు మంజూరు చేయకపోవడం గమనార్హం. గైనకాలజిస్ట్, ఆర్థోపెడిషియన్, అనిస్థీషియన్‌ను వెంటనే నియమించాల్సి ఉంది. గైనకాలజీ, అనిస్థీషియన్‌లను అదనంగా మరో ఇద్దరిని నియమిస్తే మరింత నాణ్యమైన వైద్య సేవ లందించడం సాధ్యమవుతుంది. ఆసుపత్రి సూ పరింటెండెంట్ డాక్టర్ క్రాంతిసాగర్ పర్యవేక్షణలో తాజాగా క్యాజు వాలిటీని ఏర్పాటు చేయడమే కాకుండా, డిపార్ట్ మెంట్‌లవారీగా ఔట్‌పేషంట్లను ప్రతిరోజూ పరీక్షించి వైద్యసేవలందించడం ప్రారంభం కావడం పట్ల కార్మికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

డాక్టర్ల కొరత కార్మికుల వెతలు

ఆర్థోపెడిషియన్, గైనకాలజిస్ట్, డెంటల్ వైద్యులను వెంటనే నియమించాల్సి వుంది. ఈ డిపార్ట్‌మెంట్లలో వైద్యులను నియమించకపోవడంతో కార్మికులకు సరైన వైద్య సేవలందడం లేదు. 1968లో వరంగల్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ప్రారంభించగా, నాడు మంజూరైన డాక్టర్ పోస్టులతోనే నేటికీ వైద్య సేవలందిస్తుండడం గమనార్హం. ఉండాల్సిన డాక్టర్లే లేకపోగా అవసరమైన స్పెషలిస్టులు లేక నాణ్యమైన వైద్య సేవలందించలేకపోతున్నారు. ఆప్తాల్మ లాజిస్ట్, ఇఎన్‌టి, రేడియాలజీ, గైనకాలజీ, అనెస్తీషియా స్పెషలిస్టు డాక్టర్లను నియమించాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఉన్నతాధికారులు ఈ నియామకాలపై దృష్టి సారించక పోవడంతో స్పెషలిస్టు వైద్య సేవలు అందడం లేదు.

భోజన వసతేదీ..?

వరంగల్ ఇఎస్ఐ ఆసుపత్రిలో భోజన వసతి లేక పోవడంతో ఆసుపత్రిలోని రోగులు, అటెండెంట్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఆసుపత్రి ప్రారంభంలో భోజన వసతిని ఏర్పాటు చేసినా, ఆసుపత్రి ఆధునికీకరణ పనులు ప్రారంభమైన సందర్భంలో ఈ వసతిని నిలిపివేశారు. పునరుద్ధరణ పనులు ప్రారంభించి ఆసుపత్రి వైద్య సేవలందిస్తున్నా నేటికీ మళ్లీ భోజన వసతిని కల్పించలేకపోయారు. తాజాగా టెండర్ వేసినా ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించ లేకపోయారు. రోగులు, వారికి సంబంధించిన అటెండెంట్లు భోజనం కావాలంటే అర కిలోమీటరు దూరం ప్రయాణించి క్రిష్టియన్ కాలనీ జంక్షన్‌కు వచ్చి టిఫిన్స్, భోజనం తెచ్చుకోవాల్సి రావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

సిబ్బంది లేని నోడల్ సెంటర్

వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రి కేంద్రంగానే నోడల్ సెంటర్‌ను నడిపిస్తున్నారు. ఈ కేంద్రం ద్వారానే ఇఎస్ఐ డిస్పెన్సరీలన్నింటికీ ఔషధాలు రవాణా చేస్తుంటారు. నోడల్ కేంద్రం నుండి 14 డిస్పెన్సరీలు, రెండు ఆసుపత్రులు, 1 డయాగ్నస్టిక్ సెంటర్‌కే ఔషధాలను సరఫరా చేస్తున్నారు. ఈ కేంద్రంలో ఐదుగురు సిబ్బంది వుండాల్సి ఉండగా వారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించలేదు. దీంతో ఆసుపత్రి సిబ్బందితోనే ఈ కేంద్రాన్ని నడుపుతున్నారు. దీంతో ఆసుపత్రి సిబ్బందిపై పనిభారం పడుతుంది.

ఈఎస్ఐ ఆసుపత్రిలో కొనసాగుతున్న డిస్పెన్సరీ

నియమ, నిబంధనల ప్రకారం ఇఎస్ఐ ఆసుపత్రిలో డిస్పెన్సరీ నడుపకూడదు.కానీ వరంగల్ ఈఎస్ఐ ప్రాంగణంలోనే డిస్పెన్సరీని నడుపుతుండడం గమనార్హం. ఈ డిస్పెన్సరీని బయటకు తరలిస్తే ఇదే భవనంలో క్యాజువాలిటీని ఏర్పాటు చేసుకుంటే సౌకర్యవంతంగా వుండే అవకాశముంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
వెహికిల్ షెడ్ సిబ్బంది పని తీరుపై ఆరా
క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

వెహికల్‌షెడ్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. మహానగర పాలక సంస్థ పరిధి బాలసముద్రంలో నిర్వహిస్తున్న వేహికిల్ షెడ్డును కమిషనర్ అశ్వినితానాజీ వాకడే సోమవారం ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెహికల్‌షెడ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకొని సిబ్బంది హాజరును పరిశీలించడంతో పాటు వివిధ సమస్యల పరిష్కారం కోసం వస్తున్న వాహనాల సంబంధిత నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి వాహన మరమత్తులు ఏ మేరకు నిర్వహిస్తున్నారో అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాలు మరమ్మతులకు వచ్చిన నేపథ్యంలో వాటికి వెంటనే మరమత్తులు పూర్తి చేసి పంపించాలని, ఎమర్జెన్సీ అవసరాలను గుర్తించి తొలి ప్రాధాన్యతగా వాటి మరమ్మత్తులను నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. వాహన షెడ్డులోని



అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు అమర్చాలని, వాహన లాగ్‌బుక్‌లకు అందరూ సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందని వాహనం ఎంత విస్తీర్ణం లో తిరిగింది, వినియోగించిన డీజిల్ ఎంత అనే అంశాలను సానిటరీ ఇన్స్పెక్టర్‌తో పాటు సూపర్వైజర్‌లు మానిటరింగ్ చేయాలన్నారు. వెహికల్ షెడ్‌లో విధులు నిర్వహించే సిబ్బంది వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి బాధ్యతాయుతంగా మెలగాలని, లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సీఎంహెచ్ ఓ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, ఏఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-ఖానాపురం

మొక్కజొన్న చేనుకు నీళ్ల కట్టడానికి వెళ్లిన రైతు కరెంటు మోటార్ షాక్ కొట్టడంతో మృతి చెందిన సంఘటన మండలంలోని కొడ్తీమాటు తండా గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రఘుపతి అందించిన వివరాల ప్రకారం... బానోతు చందర్ (50) తనకున్న భూమిలో యాసింగి పంట మొక్కజొన్న సాగు చేస్తున్నాడు. రోజువారి వ్యవసాయ పనిలో భాగంగా సోమవారం ఉదయం 7గంటల సమయానికి మొక్కజొన్న చేనుకి నీళ్ల కట్టడానికి వెళ్లగా.. ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో అక్కడే పడిపోయాడు. గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో.. హుటాహుటిన వెళ్లి పరిశీలించగా మతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. మతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

నవతెలంగాణ-వరంగల్

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఈఓ వాసంతి, డీఆర్డీఓ కౌసల్యాదేవిలతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివద్ధికి సంబంధించి అమ్మా ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితంగా పనులు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన పూర్తి కావాలని అన్నారు. కమిటీల ఆధ్వర్యంలో రూ.25వేల లోపు చిన్న చిన్న పనులను మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాల ఇబ్బందులు మే10వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పని ప్రారంభించే, పూర్తయ్యే సమయాన్ని కచ్చితంగా పేర్కొనాలన్నారు. రాబోయే 15రోజుల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో విద్యుత్, నీరు, టాయిలెట్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్షలో లీడ్ బ్యాంక్ ఆఫీసర్ హవేలీ రాజు తదితరులు పాల్గొ న్నారు.

ఎన్నాళ్లు..ఈ కలుషిత నీళ్లు..?

నేరుగా పాకాల వాగు నుంచి సరఫరా..
కాలం చెల్లిన ఫిల్టర్ బెడ్‌లు.. కుళాయిల్లో మురుగు నీరు..
ఫలించని 'భగీరథ' లక్ష్యం -అడుగడుగునా పైపులైన్ పగుళ్లు..
పట్టణ ప్రజలు నేటికీ నోచుకోని శుద్ధి నీరు..!

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పట్టణంలో నేటికీ కుళాయిల ద్వారా కలుషిత నీరే సరఫరా అవుతుంది.. 25యేండ్ల క్రితమే ఫిల్టర్ బెడ్‌లు కాలం చెల్లిపోయాయి..పాకాల వాగు నుంచి నేరుగా ట్యాంకులకు ఎత్తి పోసి అక్కడి నుంచి అదే నీటిని కుళాయిలకు సరఫరా చేస్తున్నారు. ఈ నీటితో అనారోగ్య పాలువుతున్నామని గ్రహించిన అనేక మంది కేవలం వాడకం నీటిగా పరిగణిస్తున్నారు.. చాలామటుకు పేద ప్రజలకు ఈ నేటికీ కులాయి నీరే దిక్కు అయింది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయంగా గత ప్రభుత్వం మంజూరు చేసిన మిషన్‌భగీరథ పథకంతో ఇంటింటా శుద్ధి చేసిన తాగు అందుతుందని ఆశించిన ప్రజలకు నేటికీ నిరాశేగా మిగిలింది. రోడ్లన్నీ ధ్వంసం చేసి వేసిన పైప్‌లైన్‌లు పగిలిపోయాయి.. విడుదల చేసిన భగీరథ నీరంతా ఎక్కడిక్కడా లీకై వృథా పోతుంది.. కాంట్రాక్టర్ చేపట్టిన పనులు నాసిరకంగా తక్కువ లోతుల్లో వేయడం వల్ల పైప్‌లకు అనతికాలంలోనే పగుళ్ల ఏర్పడి కుళాయిల ద్వారా తాగు నీరు అందని పరిస్థితి ఏర్పడిందని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం..కొరవడిన ప్రజాప్రతినిధుల పట్టింపు..ఇంజనీరు అధికారుల చేతి వాటాలు.. రూ.48కోట్ల నిధుల్లో అత్యధిక భాగం నీటి పాలైయ్యాయనీ





పలువురు విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ పనుల్లో తగిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఆరేండ్లు గడిచినా ట్యాంకుల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు..పైప్‌లైన్ పనులు అస్తవ్యస్థంగా మారిపోయాయి..నేటికీ పట్టణంలో ఇంటింటికి శుద్ధి నీరు అందని ద్రాక్షగానే మిగిలిందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇంకెన్నాళ్లు ఈ కలుషిత నీటితో ఇబ్బందులు ఎదుర్కొనేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

భగీరథ పనుల్లో నాణ్యత లోపం..పగుళ్లతో వృథా అవుతున్న శుద్ధి నీరు..

మిషన్ భగీరథ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడం వల్ల అడుగడుగునా పగుళ్ల ఏర్పడి నీరంతా వృథాగా పోతుంది. పలు వార్డుల్లో ఇంటింటా నల్లాలు అమర్చారు. పైప్‌లైన్ పగుళ్ల ఏర్పడి విడుదల చేసిన తాగునీరు అంతా వృథాగా పోతుంది. ఇంజనీరు అధికారులు పనులపై సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేశాడని స్పష్టమవుతుంది. పనుల్లో పాటించాల్సిన ప్రమాణాలు సరిచూడకుండానే ఇంజనీరు అధికారులు రికార్డులు చేసి బిల్లులు కట్టబెట్టారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రధాన పైప్‌లైన్ నుంచి వీధుల్లో సబ్‌లైన్‌లు, కుళాయి పైప్‌లైన్‌ల పనులు అస్తవ్యస్థంగా చేసి చేతులెత్తిసినట్లు తెలుస్తుంది. రోడ్ల రిస్టోరింగ్ పనులు కూడా పూతలు పూసి వొదిలేయగా కొద్ది రోజుల్లోనే రోడ్లన్ని గుంతలమయంగా మారాయి. ఇటీవల ఎక్కడికక్కడా పగిలిపోయిన పైప్‌లైన్‌లతో నీటిని విడుదల చేయడం మానేశారు. పట్టణంలోని సర్వాపురం(కుమ్మరికుంట) మూడేండ్ల క్రితమే 500కిలో లీటర్‌ల సామర్థ్యం కలిగిన ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణం పూర్తి చేశారు. శాంతినగర్‌లో 800కిలో లీటర్‌ల ట్యాంకు, సాంఘీక సంక్షేమ గురుకులంలోని 1000కిలో లీటర్‌ల ట్యాంకు స్లాబ్ వరకు నిర్మాణం పూర్తి అయింది.



మున్సిపల్ కార్యాలయంలోని 600కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు ఇంకా నిర్మాణం పూర్తి దశకు చేరుకుంది. ఇక ఇదివరకే జెడ్పీ బాలుర పాఠశాలలో, బొందబడి ఆవరణంలో, శాంతినగర్‌లో ట్యాంకులు ఉన్నాయి. పట్టణంలోని 24 వార్డులలో 7జోన్‌లుగా పరిగణించారు. ఈ ఏడు ట్యాంకుల ద్వారా 13,756 గృహాలకు నల్లా నీటిని సరఫరా చేయాల్సి ఉంది.1,53,527 మీటర్‌ల పైప్‌లైన్ విస్తరణకు 1,31,362 మీటర్ మేరకు పైప్‌లైన్ పనులను పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంకా 22,165 మీటర్‌ల పైప్‌లైన్ పనులు చేయాల్సి ఉంది. హైవే అధికారులు ఇంకా ఇనుమతి ఇవ్వకపోవడం వల్ల 12,876 మీటర్‌ల పైప్‌లైన్ నిలిచిపోయింది. మొత్తంగా 85.56శాతం పైప్‌లైన్ పనులు చేపట్టినట్లు అధికారులు చెప్పారు. 13,756 గృహాలకు 7312 నల్లా పైప్‌లైన్‌లు వేశారు. ఇంకా ఇంటింటా నల్లాలను అమర్చాల్సి ఉంది.

పనుల్లో వెలుగు చూసిన డొల్లతనం..

నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల పైపులు ఎక్కడిక్కడా పగిలిపోయి నీరంతా లీక్ అయిపోతుండడంతో అనతిలోనే కాంట్రాక్టర్ చేపట్టిన పనుల్లో డొల్లతనం వెలుగు చూసింది.. 90శాతం పనులు పూర్తి అయినా మిషన్ భగీరథ నీరు అందకుండా పోయింది. పైప్‌లైన్ పనులకై ప్రధాన, అంతర్గత రోడ్లు, పక్కన తవ్వకాలు చేపట్టారు. మట్టిని పూడ్చినా రోడ్లపై గుంతలు అట్లాగే ఉన్నాయి. దీని వల్ల బాటసారులు, వాహనాలపై వెళ్లే వారు పలు ప్రమాదాలను ఎదుర్కొన్నారు. 17.5 కిలో మీటర్ల నిడివి కలిగిన రోడ్లను తవ్వినట్లు ఇంజనీరులు పేర్కొన్నారు. ఇందులో 3.293 కిలో మీటర్ల రోడ్లను మరమ్మత్తులు చేసినట్లు చెప్పారు. ఇంకా 14.21 కిలో మీటర్‌ల మేరకు మరమ్మత్తులు చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా పట్టణంలోని ఇంటింటా నల్లా కనెక్షన్ ఇవ్వడానికి రోడ్లకు ఇరువైపలా పైప్‌లైన్ వేయాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా ఒకే వైపున పైప్‌లైన్ వేయడం వల్ల మరో వైపు ఉన్న ఇండ్లకు నల్లా కనెక్షన్ కోసం రోడ్డును అడుగడుగునా పగల కొట్టారు. దీంతో ఇంకా రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. పలు వార్డులల్లో ఏకంగా సీసీ రోడ్లు అధ్వాన్నంగా మారాయి. కాంట్రాక్టర్ ఈ రోడ్లన్నింటిని శాశ్వత పద్ధతిలో పక్కగా మరమ్మత్తులు చేయాల్సి ఉంది. ఇప్పటికైనా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేయాలనే డిమాండ్ చేస్తున్నారు.



కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ - నెక్కొండ

వరి కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై సోమవారం నెక్కొండ మార్కెట్ యార్డులో రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ అవ గాహన కల్పించారు. క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా నెక్కొండలోని మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి రైతులకు వరి కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, పచ్చి రొట్టె ఎరువులు, నేల యాజమాన్యం గురించి పలు సూచనలు చేశారు. వేసవిలో భూములను లోతుగా దున్నుకోవాలని, భూసార పరిక్షల సేకరణ పద్ధతి, ప్రయో జనాల గురించి రైతులకు వివరించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్ టెంట్ సారంగం, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఏప్రిల్ 9, 2024 | www.navatelangana.com

11వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ / నయీంనగర్

11 డివిజన్ నుండి పలువురు బిఆర్ఎస్ నాయకులు, డివిజన్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పోతన నగర్‌లో మడకట్ల సుకుమార్ నివాసంలో కందుల సజన్‌కాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నాయిని పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారన్నారు.పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి నేడు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలోమెడకట్ల సుకుమార్, మహమ్మద్ రబ్బాని, గడ్డం రమేష్, బయ్య వెంకటేష్ వర్మ, చంద్రగిరి నాగార్జున, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థమాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, బిన్ని లక్ష్మణ్ కార్పొరేటర్లు చీకటి శారదఆనంద్, సయ్యద్ రజాలి విజయశ్రీ, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులూ నలుబోల సతీష్, సదానందం, గన్నారపు కమల్, ఉమాగౌడ్, ఇల్లందుల సుభద్ర , సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ఓటర్లను చైతన్యం చేసేలా 5కె రన్

- హనుమకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

నవతెలంగాణ-సుబేదారి



ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఎన్నికల్లో ఓటును వేసే విధంగా చైతన్య వంతం చేసేలా స్వీప్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన 5కె రన్ ను నిర్వహిస్తున్నట్లు ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5కె రన్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ ఓటరు చైతన్యంపై నిర్వహిస్తున్న ఈ 5కెరన్‌ను 16వ తేదీన ఉదయం 6గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం వద్ద నుండి ప్రారంభమై హనుమకొండ జిల్లాకలెక్టరేట్ వరకూ సాగుతుందని తెలిపారు. ఈ పరుగులో విద్యార్థులు, యువత, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీరమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, జీడబ్ల్యుఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, జిల్లా యువజన, క్రీడా అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ విస్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరితే ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ రామనగర్ సుందరయ్య భవన్లో జరిగిన డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం 2005, నీ కొంతమంది దుర్వినియోగ పరుస్తున్నారని సమాచారం అడిగితే 30 రోజుల్లో సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు యం.సురేష్ ఓ.చిరంజీవి, వి.సుమన్, నాయకులు హర్ష, మౌనిక, కర్ణాకర్, అనిల్, సతీష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ



18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసు కోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. సోమవారం కేడీసీలో కొత్త ఓటర్ల నమోదు, ఓటింగ్ శాతాన్ని పెంచడంపై విద్యార్థులకు స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తప్పకుండా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, డీపీవో లక్ష్మీ రమాకాంత్, కేడిసి ప్రిన్సిపల్ రాజిరెడ్డి, డీఎల్పీఓ సుదర్శన్, ఎంపీఓ రవిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్ రావు, ఇతర అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు పకడ్బందీ చర్యలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ హనుమకొండలో పలు 55, 56, 65, 66 డివిజన్‌లో సోమవారం దోమల నివారణ చర్యలు దోమల నివారణ అర్బన్ మలేరియా సిబ్బంది పకడ్బందిగా చేపడుతున్నారు. హనుమకొండ 65వ డివిజన్ ఎల్లాపూర్, భీమారం, గోపాలపురంలో సోమవారం ఆయిల్ బాల్స్ కాలువల్లో పిచికారి బావిలో మందు వేయడంజరిగింది. మురికివాడలో మలేరియా, డెంగ్యు, సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టడానికి సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ బాల భద్రరవి, హెల్త్ అసిస్టెంట్ సౌరంసుధాకర్, నద్దునూరి రాజేష్‌కన్నా, బరిగెల నరసయ్య, అలువాల ఉమేందర్, మట్టెడ అనిల్, జగ్గులూరి శంకర్, నదునూరి రవి కుమార్, అలువల ఎల్లేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ తో స్వయం ఉపాధి

నవతెలంగాణ-శాయంపేట

మహిళలు జీవన ఉపాధి మెరుగుపరచడం కొరకు కుట్టు శిక్షణ నేర్చుకోవడం వల్ల స్వయం ఉపాధి పొందవచ్చని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం పాలకవర్గ సభ్యులు కోసరి గోపాల్ అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో సోమవారం ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి ఏర్పాటు చేసిన జాతీయఅకాడమీ కన్స్ట్రక్షన్స్, ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి 90 రోజుల ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎర్ల రజిత, కుకిడి నాగేశ్వరరావు, సురేందర్, రాజకుమారి, ప్రియాంకరెడ్డి, అక్కల రమేష్, ఎస్‌కే.గౌస్, పల్నాటి రాంబాబు, కుకిడి శివాజీ, రాజేందర్, కిషన్‌రెడ్డి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యను కలిసిన ఎన్ఆర్ఐ

నవతెలంగాణ-ధర్మసాగర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యని ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాంరెడ్డి సోమవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆయన ఆధ్వర్యంలో వారిని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి కాసిం, పింగిలి బాపురెడ్డి, అప్పని రమేష్, అప్పని శమునయ్య , భాష బోయిన రాజు , వక్కల వెంకటనారాయణ, కేశిరెడ్డి రంజిత్ రెడ్డి, ఎండి.అంకుస్, మాచర్ల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు గుణపాఠం చెప్పాలి : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి, వర్ధన్నపేట నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, ఆరూరి రమేష్ లు మండలంలోని మాందారిపేట గుట్టల్లో మైనింగ్, ఇసుకను దోపిడిచేసి వందల కోట్లు సంపాదించుకున్నారని, సంపాదన కాపాడుకోవడానికి ఆరూరి పార్టీ మారి ఎన్నికలకు వస్తున్నారని, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను పాతర పెట్టే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో సోమవారం పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి 50వేలకు పైగా ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారని, ప్రజలకు పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు అండగా ఉంటామని వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని, పాత కొత్త తేడా లేకుండా కలిసికట్టుగా ఉంటూ గ్రామ నాయకత్వం పనిచేసి ప్రజల్లో విశ్వాసం పెంచుకోవాలని అన్నారు.


రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను లక్షమెజార్టీతో గెలిపించాలని, కార్యకర్త లందరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి కత్తి వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, అధికార ప్రతినిధి గాజర్లఅశోక్, ఎంపిటిసి లు బాసాని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, నాయకులు బాసాని శాంతా రవి, పోతు కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్,దుబాసి కృష్ణమూర్తి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్వీకే కె ఫంక్షన్ హాల్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు సన్నాహక సమావేశం జరిగింది. మండలంలోని సూర్యనాయక్ తండ, నేరేడుపల్లి, కొత్తగట్టుసింగారం, గోవిందాపూర్ గ్రామాల మాజీ సర్పంచులు భూక్య రమేష్, ఆకుతోట రాజేష్, పెంబర్తి సంతోష మల్లేశం, నర్రా కుమారస్వామి, పెద్దకొడపాక ఎంపిటిసి మాచర్ల మంగమ్మరవి, బీ ఆర్ఎస్ నాయకులు ఆకుతోట సమ్మిరెడ్డి తోపాటు 200మంది వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు, యూత్ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్ర పాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, అబ్బు ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

సైన్స్ తో అవకాశాలు ఎక్కువగా : సీసీఎంబీ మాజీ డైరెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సైన్స్ తోనే సాధ్యమైందని, సైన్స్ పట్ల విద్యార్థులు ఎక్కువగా ఆసక్తిని పెంపొందించుకోవాలని సీసీఎంబి మాజీ డైరెక్టర్ డాక్టర్ మోహన్ రావు అన్నారు. సోమవారం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో సైన్స్ విభాగం అధ్యాపకులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్ర మంలో డాక్టర్ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిజనిర్ధారణ కోసం సైన్సు ను ఆశ్రయిస్తారని. ముఖ్యం గా డిఎన్ఏ పరిశోధనతో వాస్తవాలు బయటకు వస్తాయని, టెక్నాలజీతో పాటు సైన్స్‌నికూ డా పెంపొందిం చుకుంటే విద్యార్థులకు మం చి భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు.

ల్యాబ్ పరిశోధన విధానం వాస్తవాలను వెలికి తీయడానికి దోహదపడుతుందన్నారు. రాజకీయ నాయకులు తమ పదవీకాలం ముగియగానే సమాజంతో తెగదెంపులు అవుతాయి, కానీ శాస్త్రవేత్తకు నిరంతరం పరిశోధనతో అనుసంధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ అధ్యాపకులు తమకున్న అవకాశాన్ని అందిపుచ్చుకునే విధంగా ముఖ్యంగా తరగతి గది పరిశోధనకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బోధన పరిశోధన నిరంతర ప్రక్రియ అని కొంత మందికి అవకాశాలు రాకపోయినా వారి సేవలు సమాజానికి ప్రపంచానికి ఎంతగానో దోదపడుతున్నాయని, అవకాశాలు దక్కలేదని అధ్యాపకుడు నిరుత్సాహపడకూడదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మానవ అభివృద్ధిలో సైన్స్‌పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, సైన్స్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల హైస్కూల్‌లో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలుగువారి మొదటి పండుగ హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన పండుగ ఉగాది పండుగ. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగకు స్వాగతంపలుకుతూ సోమవారం కేయూసీ రోడ్, హన్మకొండలోని ఏకశిలహైస్కూల్‌లో ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు కూడా సాంప్రదాయ దుసులతోముస్తాబై వచ్చారు. తీపి, పులుపు, వగరు, చేదు, ఉప్పు,కారంవంటి ఆరు రకాలరుచులతో చేసిన మధురమైన ఉగాది పచ్చడిని అందరికి ఇష్టమైన పండివంటలు పిల్లలకు పంచిపెట్టడం జరిగింది. ఆ తర్వాత పిల్లలచేత పంచాంగపఠనం కూడా చేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటాపాటలతో పిల్లలు సందడి చేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీతిరుపతి రెడ్డి అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, జ్యోతి, లక్ష్మి, లిల్లీ, వైశాలి, మౌనిక వేణు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అరూరిపై ధ్వజమెత్తిన కడియం కావ్య

నవతెలంగాణ-శాయంపేట



ఆస్తులను సంపాదించు కోవడానికి, దాచుకోవడానికి పార్టీలు మారే పరిస్థితిలో మేము లేమని కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌వికేకె ఫంక్షన్ హాల్‌లో సోమ వారం జరిగిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. మండల పరిధిలోని కార్యకర్తలకు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను ఎమ్మెల్యే జీఎస్ఆర్ పరిచయం చే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నియోజకవర్గంలో మంచిపనులు చేసి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆయనను గెలిపించేవారని, ఎన్నికలలో ఓటమి చెంది తమపై నిందలు వే స్తున్నారని పరోక్షంగా విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యాంగంరద్దుచేస్తామని, రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటించాడని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో కుల గణన చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.

అసెంబ్లీ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ఇంటి సోదరిగా భావించి, దీవించి నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీతో గెలిపించాలని కావ్య కోరారు.

మహనీయుల జయంతి జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ



మహనీయుల జయంతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. సోమవారం మండల ముఖ్య నాయకుల సమావేశం హంటర్ రోడ్‌లోని ఎంజేపీ నగర్ మేకల రఘుపతి భవన్‌లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా కెవిపిఎస్ భావించి రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని హన్మకొండ జిల్లాలో కూడా ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటిస్తూ, ఏప్రిల్ 5 న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని ఘనంగా నిర్వహించామని అదేవిధంగా ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల జయప్రదానికి ఏప్రిల్ 7 నుండి 14 వరకు జిల్లాలోని దళితుల స్థితిగతులపై అధ్యయనం చేసి, పోరాట కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ మండల నాయకులు బాబు, గుంటూ నాగభూషణం, నకర సుకర్ణ, సురేష్, సుభద్ర, కిరణ్, సుదర్శన రోజా, నగేష్,స్వాతీ, వెంకటలక్ష్మి, భారతీ, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి : ఏఈ

నవతెలంగాణ-దామెర

మండలంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత వల్ల మండలంలోని అన్ని గ్రామాల్లోని సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌లలో ఎలాంటి ఎర్తింగ్ సమస్యలు రాకుం డా విద్యుత్ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకొని గ్రామపంచాయతీ, గ్రామ ప్రజల సహకారంతో ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌లలో ఎర్తింగ్ కి నీరును బట్టి విద్యుత్ అంతరాయం రాకుండా చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఉద్యోగుల బాధ్యతలపై సిబ్బందికి అవగాహన కల్పించి భద్రతా సూచనలు చేసి ప్రతి వ్యక్తి భద్రత సూచనలు పాటించేలా ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా మెరుగైన సేవలు అందించే విధంగా సబ్ ఇంజనీర్ ఉద్యోగులకు సూచనలు చేసివారిచే పని పట్ల నిబద్ధతతో సూచనలు పాటిస్తూ పనిని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ చందన, లైన్‌ఇన్స్పెక్టర్లు రవీందర్, వేణుగోపాల్ లైన్మెన్ మనోహర్, సురేష్, రవీందర్ జేఎల్‌ఎంలు కృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టికెట్ వంగపల్లికి కేటాయించాలి

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ టిఆర్ఎస్ పార్లమెంట్ టికెట్ టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనుకే కేటాయించాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షులు పొట్ట పెంజర రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని ఎమ్మార్పీఎస్‌కార్యాలయంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర యువసేన అధ్యక్షులు కోర్ కమిటీ సభ్యులు పొట్టపెంజర రమేష్ మాదిగ మాట్లాడుతూ రిజర్వుడు స్థానమైన వరంగల్ పార్లమెంట్ టిక్కెట్ వంగపల్లి శ్రీనివాస్‌కి కేటాయించి పదేండ్లుగా బిఆర్ఎస్ పార్టీకి తనకు ఉన్న బంధాన్ని చాటుకోవాలని కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని వంగపల్లి శ్రీనివాస్ కు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు చిలకమారి గణేష్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఈదునూరి యాకయ్య , రాష్ట్ర నాయకులు మేడ స్వామి, చిన్నస్వామి ,సిలువేరు సుధాకర్, బొచ్చు మొగిలి , జిల్లా అధ్యక్షులు మైస శోభన్, ఏలుకటి రాజయ్య, గిన్నారపు అనిల్ కుమార్, వేల్పుల దయాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంత్రి ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ఆగమనంతో కాలం శిశిర రుతువును వీడి, వసంత రుతువులోకి ప్రవేశించినట్లుగానే, తెలంగాణ రాష్ట్రం నియంతత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడు పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమ రాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 9 మంగళవారం నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కాంట్రాక్ట్ అధ్యాపకులకు రెగ్యులరైజ్ చేయాలని సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాల్లో 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని ఈరోజు కాకతీయ యూనివర్సిటీకి విచ్చేసిన ప్రొఫెసర్ హరగోపాల్ అదేవిధంగా ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ వేణు, డాక్టర్ సదాశివ, డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మనువాద బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మనువాద పార్టీ బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వీ.వీరన్ననాయక్ పిలుపునిచ్చారు. సోమవారం సంఘం కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు పల్లకొండ శ్రీకాంత్ అధ్యక్షతన హానంకొండలో రాంనగర్ సుందరయ్య భవన్లో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వీ.వీరన్న నాయక్ మాట్లాడుతూ దేశంలో 10 సంవత్సరాల కాలంలో బీజేపీ మతోన్మాద ప్రభ్యుతం పరిపాలన చేస్తుందన్నారు. ఎన్నికల ముందు గిరిజనులకు అన్ని హక్కులు ఇస్తాం అని చెప్పుతూ మనువాద మతోన్మాద ప్రభుత్యం గిరిజనులకు ఉన్న హక్కులను తీసివేయడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. అందరికీ విద్య అందిస్తాం అనీ చెప్పి విద్యను దూరం చేసి ప్రైవేటీకరణ చేస్తుందని గిరిజన తండాల్లో గూడెం లో పట్టన ప్రాంతంలో కూలీ నాలి చేసుకొని బ్రతుకుతున్న పేదలకు ఏ ఒక్క సౌకర్యాలు కల్పించలేదు అని గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. యూనివర్సిటీ లో ఉన్న అన్ని ఉద్యోగాలు గిరిజనులతో నింపాలి అన్నారు గిరిజన సంస్కృతి సంప్రదాయాల ను హక్కులకు భంగం కలిగించే బీజేపీ పార్టి నీ ఓడించాలి అనీ గిరిజన సంఘం హన్మకొండ జిల్లా కమిటీ పిలుపుని ఇచ్చింది.

ఈ సమావేశం లో జిల్లా నాయకులూ,రమ,మౌనిక, డి. రమేష్, జగన్, సరయ్య, లాలు, విరెన్న, ప్రభాకర్ ,మాల్య, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎం లకి, వివోలకి మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, ఎంఈఓ ఏ వెంకటేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షులు కోమల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును సోమవారం వేలేరు మండల సమాఖ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అమ్మ ఆదర్శపాఠశాల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీవాణి పవిత్ర, ఎంపీఓ విమల, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివో లు పాల్గొన్నారు.

డబ్ల్యుడీటీ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో 2024-2027 సంవత్సరానికి వరంగల్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జిఎస్ఎన్.రెడ్డి, కార్యదర్శిగా మనోహర్ రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జి రాజేశ్వరరావు, ఈ మురుగన్, జాయింట్ సెక్రటరీగా బి కన్నా రెడ్డి, ఈసీ సభ్యులుగా రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కేశవరావు, డాక్టర్ ఎస్.రెడ్డి, గోపాల్‌రావు, టి మధుసూదన్‌రావు, డాక్టర్ కే శ్రీనివాస్, సి భాస్కర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మధుకర్ రెడ్డి, ఎన్నికయ్యారు. వరంగల్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 8 గంటలకు సమ్మర్ టెన్నిస్ కోచింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు వరంగల్ క్లబ్ ను సంప్రదించగలరు అని పేర్కొన్నారు.

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ అన్నారు మందుల కోసం సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా ఒకే ఒకరు తప్ప మిగతా సిబ్బంది మధ్యాహ్నామే వెళ్ళిపోయారని తెలిపారు గ్రామీణ ప్రాంత ప్రజలకు సరిగ్గా సేవలందించకుండా ఇష్టాను రీతిగా డ్యూటీ చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ నాడు పులుపు, తీపి, చేదు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచులు వచ్చిడి తీసుకొని అందరూ మధురానుభూతిని అనుభవించాలన్నారు. ఆత్మీయ అనుబంధం గుర్తు చేసే పండుగ ఉగాది అన్నారు. రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

'ఓ వయసుపోరగా' పాట చిత్రీకరణ



నవతెలంగాణ-జనగామ

కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) ఆధ్వర్యంలో సామాజిక రుగ్మతలపై దివంగత అభ్యుదయ రచయిత జి.వై.గిరి రచించిన ఓ వయసు పోరగా పాట సోమ వారం నాడు జనగామలో చిత్రీకరణను ప్రారంభించారు. జనగామలోని సాయి రికార్డింగ్ స్టూడియో, ఎల్లంల, పెంబర్తి,జనగామ ఎరియాలో జరుగుతున్న చిత్రీకరణ ను ప్రజా వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ప్రారంభించారు. గత నాలుగు దశాబ్దాల క్రితం జి.వై.గిరి ఆర్థిక సామాజిక అసమానతలపై రాసిన పాట నాడు విశేష బహుళ ప్రజాదరణను పొందిందని, నాటికి నేటికి పరిస్థితులలో మాత్రం ఎలాంటి లేదని ఈ పాట రుజువు చేస్తుందని చిత్రీకరణ నిర్వాహకులు జి.కష్ణ తెలిపారు.



విద్యుత్ ఏఈని వెంటనే సస్పెండ్ చేయాలి

శ్రీశైలం భార్యకు విద్యుత్ శాఖలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని వలిమిడి గ్రామంలో ఏఈ నిర్లక్ష్యం వల్ల విద్యుద్ఘాతానికి గురై బైకానీ శ్రీ శైలం మతి చెందగా అతడి భార్యకు విద్యుత్ శాఖలో శాశ్వత ఉద్యోగం కల్పించి, ఏఈని సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఐలమ్మ స్మారక భవనంలో ఆ పార్టీ మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించగా సారయ్య పాల్గొని మాట్లాడారు. ఏఈ నిబంధనలకు విరుద్ధంగా ఎల్సీ ఇవ్వడంతో విద్యుత్ ప్రమాదం జరిగిందని అన్నారు. శ్రీశైలం కుటుంబానికి రూ.40లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి మూడు రోజులైనప్పటికీ పాలకుర్తి ఏఈ రణధీర్‌ను ఎందుకు సస్పెండ్ చేస్తలేరనిప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత ఏఈ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే సంబంధిత విద్యుత్ సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమా అశోక్‌బాబు, బెల్లి సంపత్, పనికెర భాస్కర్, లైన్‌మెన్ కార్మికులు, లక్ష్మణ్, కత్తుల సోమన్న, నార్లపురం పరశురాములు, తొట్టి సతీష్, మిట్టపల్లి సతీష్ పాల్గొన్నారు.



పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

రఘునాథ్‌పల్లి మండల కేంద్రంలోని పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే ఈ పనులన్నీ 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల మిషన్ భగీరథకు సంబంధించి ఎస్డీఎఫ్ కింద పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాగునీరు ఇబ్బందులు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పంచాయతీ కార్యాలయంలో సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపీడీఓ శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



ప్రీస్కూల్‌పై టీచర్లకు శిక్షణ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని కల్లెం గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రం-1లో సోమవారం సర్వే, గ్రోత్ మానిటరింగ్, ప్రీ స్కూల్ కార్యక్రమాలు గురించి సీడీపీఓ రమాదేవి టీచర్ల శిక్షణ ఇచ్చారు. చిన్నారులకు ఉచిత విద్య ఉచిత పాఠశాల అందించే కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



అన్నదానం మజ్జిగ వితరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగాం పట్టణ కేంద్రంలో వాసవి మాత సేవ సమితి, వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం ఆధ్వర్యంలో సోమవారం ప్రతి అమావాస్యలో భాగంగా అన్నదాన కార్యక్రమం వేసవి కాలాన్ని ప్రజలకు దాహం తీర్చేందుకు మజ్జిగను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మాతా సేవ సమితి సభ్యులు వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం కమిటీ సభ్యులు దారం అశోక్ గుడిశాల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

నర్మెట్ట మండలంలోని లోక్యాతండాలోని హనుమచంద్రు తండా చెందిన యువతి పురుగుల మందు తగి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన బానోత్ వేణుతో గత రెండేండ్ల క్రితం నాగమణికి వివాహం జరిగింది. వీరికి నాలుగు నెలల క్రితం కొడుకు జన్మనిచ్చారు. నాగమణి ఆరోగ్యం బాగాలేక పోవడంతో హనుమకొండ ఆసుపత్రికి తీసుకెళ్లాలని భర్త వేణును అడగ్గా అతను తర్వాత వెల్దామని చెప్పడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది.

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ

పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి

గల్లీలోని సమస్యలు తెలవనోళ్లు ఢిల్లీలో ఎలా కొట్లాడుతారు

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్



నవతెలంగాణ-జనగామ

భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం జనగామ పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోరాటాల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించి అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సష్టిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా బీజేపీ పనిచేస్తుందన్నారు.

ఇప్పటికే సిఎఎ, పౌరసత్వరద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయికరణ, ఇ.డి, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైళ్లల్లో పెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పి మోసం చేసిందని,నల్ల డబ్బును బయటికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతి ఒక్కరికి రూ.15లక్షలు జమ చేస్తామని మాట తప్పిందని తీవ్రంగా విమర్శించారు. ఈ ఎలెక్టోల్ బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సీపీఐ(ఎం) పోరాడిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. విద్యా రంగానికి కేవలం 0,4శాతం మాత్రమే నిధులు కేటా యించారని, విద్యను పూర్తిగా ప్రయివేటికరణ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

గల్లీ లోని ప్రజల సమస్యలు తెలుసుకోలేని వాళ్ల వాటి పరిష్కారం కోసం ఢిల్లీలో ఎలా కొట్లాడుతారని కాంగ్రెస్ బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులను ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తులను గెలిపిస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. జనగామ ప్రాంతంలో గోదావరి దేవాదాల ఎత్తిపోతల పథకం ఇంకా పూర్తి కాలేదని, భువనగిరి ప్రాంతంలో బస్వాపూర్ రిజర్వాయర్, పాలకుర్తి రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, నకిరేకల్‌లోని మరో ప్రాజెక్టుల పనులు నత్తనడక నడుస్తున్నాయన్నారు.ఈ ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయిలో నిర్మిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న ఏం ఆస్పత్రి నిర్మాణం పూర్తయినప్పటికిని పూర్తి స్థాయిలో సిబ్బంది డాక్టర్లు లేక వైద్య సేవలు అందడం లేదన్నారు. అక్కడి డాక్టర్లు తమ నుంచి గాక గాంధాస్పత్రికి రిఫరల్ చేస్తున్నారన్నారు. రాష్ట్ర బిజెపి నాయకులకు మంత్రి కిషన్ రెడ్డికి సోయ ఉంటే ఎయిమ్స్‌కు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్, డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ ద్వారా దేశంలో ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పు వాటిల్లనుందని ఆందోలన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోని బుజ్జువా పార్టీ అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, నాయకులు బాల్నేవెంకట మల్లయ్య వడ్డెపల్లి బ్లెస్సింగ్టన్ ప్రజాసంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ప్రజా సమస్యలపై చట్టసభలలో గల మెత్తే వ్యక్తికి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, మండల కమిటీ సభ్యులు రామగల అశోక్, నాయకులు అన్నబోయిన రాజు, పర్వతం నర్సింహులు, కడకంచి బాలరాజు, శోభ, తాడెం రాములు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి 86మంది దరఖాస్తు చేసుకోగా మూడు నెలల కాల పరిధి శిక్షణ కార్యక్రమాలకు 55మంది హాజరైనట్లు జిల్లా ఎస్సీ అభివద్ధి అధికారి దయానందరాణి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ శిక్షణ కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన చేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ లో గ్రూప్-1, ఆగస్టులో గ్రూప్ -2 పరీక్షలతో పాటు ఉపాధ్యాయ పరీక్షలు ఉన్నందున పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న షెడ్యూల్ కులాల యువత అభ్యున్నతికి ఆర్థికంగా చేయూత అందివ్వాలని గొప్ప ఉద్దేశంతో భోజన వసతితో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టి ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇతరత్రా బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్, బీహెచ్ ఈ ఎల్, ఎన్టిపిసి, కోల్, వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగాల కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ, ఆత్మధైర్యంతో, ఆశాభావంతో, పోటీ తత్వాన్ని అలవర్చుకొని శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ఆన్‌లైన్‌లో కూడా పోటీ పరీక్షలకు సంబంధించి అత్యంత విలువైన విజ్ఞానాన్ని అందించే వీడియోస్ లభ్యమవుతున్నాయని, విద్యార్థులు గమనించి ప్రతిక్షణం విలువైనదిగా గ్రహిస్తూ, నిరంతరం తప్పిస్తూ ఇష్టతతో కోరుకున్న రంగంలో ఉద్యోగం పొందాలన్నారు. ప్రతివారం యువత పొందిన శిక్షణపై అధ్యాపకులు పరీక్షలు నిర్వహిస్తున్నందున శ్రద్ధ వహించాలన్నారు. రోజువారి దినపత్రికలు అధ్యయనం చేయాలని కరెంట్ అఫైర్స్‌పై దష్టి పెట్టాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి అధికారి దయానందరాణి అధ్యాపకులు, నిర్వాహకులు కవిత, సి.హెచ్. రామనర్సయ్య ఆర్. అనిల్, వసతి గహ సంక్షేమ అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ ఉచిత శిక్షణ గడువు పొడిగింపు

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ -2025 పరీక్ష కోసం 2024-25 విద్యా సంవత్సరంలో మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహణ గడువు పెంచినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కార్యక్రమాలకు ఎంపిక కు గాను రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు తో పాటు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, జామియా నిజామియా కాంప్లెక్స్ 3వ ఫ్లోర్, గంఫౌండ్రీ, హైదరాబాద్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

యశ్వంతపూర్ ఏరుపై బ్రిడ్జి నిర్మాణం కోసం..

డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ వార్తకు స్పందన



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

మండలంలోని యశ్వంతపూర్ ఏరుపై బ్రిడ్జి లేకపోవడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై మార్చి 30న 'యశ్వంతపూర్ ఏరుపై బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో' అనే కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన సంబంధిత అధికారులు సోమవారం డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి డీఈ వి.అశోక్ కుమార్, ఈఈ సీ హెచ్ హుస్సేన్‌లు మాట్లాడుతూ (ఎఫ్‌డీఆర్) ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్స్ నిధుల నుండి మూడున్నర కోట్లు బ్రిడ్జి నిర్మాణానికి మంజూరైనట్లు తెలిపారు. ఎల్ఎస్ఆర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కుందూరువెంకటరెడ్డి బ్రిడ్జి నిర్మాణం కాంట్రాక్టు తీసుకున్నారని వారు తెలిపారు. జూన్ నెలలోగా బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి అవుతాయని అధికారులు తెలిపారు.

తోటి విద్యార్థి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ లింగాలగణపురం



మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005-2006 బ్యాచ్ విద్యార్థిని ఊపిరితిత్తుల వ్యాధితో బాధ పడుతూ మృతి చెందింది. సోమవారం పూర్వ విద్యార్థులు సంగీత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం రూ.27700లు అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా 2005-2006 పూర్వ విద్యార్థులు గూటం నరేందర్, అల్వాల అరవింద్, పడిదే కిషన్, శనిగచెర్ల మంజుల, వంగ సుధీర్, ఎదునూరి వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక అభినందనలు తెలిపారు.



అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

-ఎంఈఓ రత్నమాల

నవతెలంగాణ-ఖానాపురం

పాఠశాలల అభివద్ధి కోసం ఎన్నుకోబడిన ఆదర్శ కమిటీలు మండలంలో ఉన్న అన్ని పాఠశాలల పురోగతి కోసం కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి రత్నమాల అన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అమ్మ ఆదర్శ కమిటీలలో ఎన్నుకోబడిన వారు పాఠశాలల మౌలిక వసతులను పరిశీలించి అత్యవసరమైన వసతులను తీర్మానించి అందించాలన్నారు. అనంతరం నోడల్ అధికారి చరణ్‌సింగ్ మాట్లాడుతూ.. పాఠశాల నిర్వహణతో పాటు విద్యాభివద్ధిలో అమ్మ కమిటీలదే పూర్తి భాధ్యత అన్నారు. వివో అధ్యక్షురాలు చైర్పర్సన్ వ్యవహరించడంతో గ్రామంలోని మహిళా సాధికారతతో పాటు విద్యా సాధికారత రెండు నెరవేరుతాయని అన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వీవో కమిటీల ఆద్వర్యంలో ఏర్పాటు చేసుకొని ప్రతి పాఠశాలను అభివద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ మండల విద్యాభివద్ధికి మండల సమాఖ్య తరఫున అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఏఈ శోభన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు కంపోనెంట్ వారిగా కేటాయించిన నిధుల వివరాలను వెల్లడించారు. అమ్మ కమిటీ తీర్మానం ప్రకారం ఎస్టిమేషన్ చేసుకొని వివరాలు సాధ్యమైనంత త్వరగా అందించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా అకౌంట్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే కార్యాలయంలో నివేదించాలని, ఈ వేసవిలోనే అన్ని రకాల పనులు పూర్తి చేసేలా కమిటీ చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, చైర్పర్సన్‌లు, సెర్ప్ సీసీలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11డివిజన్ నుండి పలువురు బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పోతన నగర్‌లో మడకట్ల సుకుమార్ నివాసంలో కందుల సజన్ కాంత్ ఆధ్వ ర్యంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయక పోవడం, ఆ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గద్దె దిగే వరకు ప్రజలను మోసపూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీసిందని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముఖ్య నాయకులు, మెడకట్ల సుకుమార్, మహమ్మద్ రబ్బాని, గడ్డం రమేష్, వెంకటేష్ వర్మ చంద్రగిరి నాగార్జున, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్‌ఖాన్, బిన్ని లక్ష్మణ్, కార్పొరేటర్లు చీకటి శారదఆనంద్, సయ్యద్ రజాలి, విజయశ్రీ, మాజీ కార్పొ రేటర్ సుంచు అశోక్, నాయకులూ నలుబోల సతీష్, సదానందం, గన్నారపు కమల్,ఉమా గౌడ్, ఇల్లందుల సుభద్ర పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోళ్లకల్‌లో సోమవారం నవజీవన్ సొసైటీ ఆధ్వర్యంలో మ్యాక్స్ పిపిసి కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు బానోతు వెంకన్ననాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు మూడు సింగ్యా, మూడు వెంకన్న, హమాలీ అధ్యక్షులు జి.సామ్య, సెంటర్ ఇంచార్జులు ఎం. భాస్కర్, డి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన టీఏఎస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

హన్మకొండలోని కడియం శ్రీహరి నివాసం వద్ద తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి.రియాజ్ ను సోమవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, కాంగ్రెస్ మండల, యూత్ నాయకులు,టీ ఎ యస్ నాయకులు, బోయిని రవికుమార్ యాదవ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బైరటీస్ రాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి



నవతెలంగాణ-గార్ల

మండలంలోని నగరం సమీపంలో ఉన్న గుట్ట నుండి అక్రమంగా తరలిస్తున్న బైరటీస్ రాయి అక్రమ రవాణా కు అధికారులు అడ్డుకట్ట వేయాలని ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ కోరారు.మండలంలోని నగరం సమీపంలో ఉన్న బైరటీస్ గనులను మండల కాంగ్రెస్ పార్టీ బందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వు ఫారెస్ట్ పరిధిలో గల బైరటీస్ గనులను గత కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా రాత్రి సమయంలో జెసిబి లు, ట్రాక్టర్ల సహాయంతో రవాణా కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో నిల్వ ఉంచిన సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన బైరటీస్ రాళ్లను ఇప్పటికే అక్రమార్కులు తరలించడం జరిగిందని ఇకనైనా ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని, అటవీశాఖ, రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకొని అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని, లేని పక్షంలో రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లపల్లి కష్ణగౌడ్, బిక్షపతి, మీరా పఠాన్ ఖాన్, విఠల్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

మంగళవారం | ఏప్రిల్ 9, 2024 | www.navatelangana.com

గిరిజన తండాలో లింగ నిర్ధారణ పరీక్షలు

- పోలీస్ వైద్య ఆరోగ్యశాఖ దాడులు
- నలుగురు అరెస్టు ఇద్దరు పరారు
- లింగ నిర్ధారణ యంత్రాలు కారు స్వాధీనం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్ భద్రాచలం రహదారిలో కురవి మండలంలోని తాట్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుంట్ల తండాలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై పోలీసులు వైద్య ఆరోగ్యశాఖ దాడులు నిర్వహించి నలుగురిని అరెస్టుచేసి లింగ నిర్ధారణ యంత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కొరివి ఎస్సై గోపి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు ఎస్సైగోపికి నమ్మదగిన సమాచారం వచ్చింది మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌ఆదేశాల మేరకుకు రవి ఎస్ఐ గోపి, సిబ్బందితో పాటు, డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ బి.కళావతిభాయ్ స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ బీ.స్రవంతిల సహకా రంతో పోలీసులు పిల్లిగుండ్ల తండ గ్రామంలోని భూక్య శివ ఇంటి వద్ద గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న గృహంపై దాడులు చేశారు. ఈ దాడుల్లో ఖమ్మం జిల్లాకు చెందిన టెక్నీషియన్‌లు సంపేట అశోక్, కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన పిట్టల మహేందర్,ఖమ్మం హాస్పిటల్ మేనేజ్మెంట్ పులి వీరభద్రం అదే తండాకు చెందిన ఏజెంట్ భూక్య శివను పోలీసులు అరెస్టు చేశారు ఆర్ఎంపి వైద్యులు ధరావత్ విక్రం కత్తి యుగంధర్ పరారీలో ఉన్నారు.

ఈ ఘటనలో స్కానింగ్ మిషను నాలుగు సెల్‌ఫోన్లు ఒక కారు లాప్టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీరంతా తాట్యాతండా గ్రామంలో ముఠాగా ఏర్పడి పిల్లిగుండ్ల తండాలోని భూక్య శివ ఇంటిలో ఎవరికీ తెలవకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మహబూబాబాద్ డీఎంహెచ్ఓ ఫిర్యాదు మేరకు మహబూబాబాద్ రూరల్ సీఐ పీ. సర్వయ్య, కురవి ఎస్ఐ బీ.గోపిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో వీరి మీద ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో కూడా ఈ తరహ కేసులు నమోదు అయినవి. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సుదీర్ రాంనాద్ కేకన్, అభినందిచారు.

ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఓటు హక్కు పై 17 గ్రామ పంచాయతీలోని గ్రామ సంఘం ఓబీలతో అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో ఓటు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని , ఓటు హక్కు కలిగి ఉన్నవారే ప్రజాస్వామ్యంలో రాజులు, రానులు అన్నారు. ఓటును తప్పకుండా కలిగి ఉండాలని అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నజీమొహిద్దీన్, వి ఓ అధ్యక్షులు అంకం లావణ్య ప్రమీల, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు డి. వెంకన్న, జీ. రమణమ్మ, లింగయ్య రమేష్, వివోఏ లు చిల్ల నిరంజన్, మంజుల, రమ, కరుణ, పద్మ, రజిత, రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రయాణం చేసే బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు గ్రామ పౌరుడు సేను రాజేష్ తెలిపారు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం అయన ప్రారంభించి మాట్లాడరు అన్ని దానాల కన్నా నీటి దానం గొప్ప దన్నారు. మార్త శ్రీనివాస్ మాట్లాడుతూ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సేను రాజేష్ , మార్త శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన మిర్యాల జితేందర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆపదలో ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం స్టేషన్ పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకి ఖాజా హఫీజున్నీసా బేగం (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిఐడి) అబ్దుల్ హమీద్ దంపతులు రంజాన్ నెల సందర్భంగా తన తండ్రి ఖాజా మొహినుద్దీన్ అలియాస్ గోరేమియా స్మారకార్థం సుమారు 100 కుటుంబాలకు విలువైన సరుకు లు తమ స్వగృహం వద్ద సోమవారం అందజేశారు. రంజాన్ పండుగ ను అందరు సంతోషంగా జరుపుకునేందుకు తన తండ్రి గోరేమియా జ్ఞాపకార్థం అందజేస్తున్నామని ఖాజాహఫీజున్నీసాబేగం, అబ్దుల్ హమీద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హుషం, మహ్మద్ నవాజ్‌అహ్మద్, మహ్మద్ ఖలీల్, మహ్మద్ షబ్బీర్, మున్వార్, హాఫిజ్ ,షేక్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహించాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా కొనసాగుతున్న శీతల పానీయాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బిర్యానీ సెంటర్లు బేకరీలు సీట్ షాపులు హోటళ్లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వినియోగదారుల సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ కోరా రూ సోమవారం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేసినట్టు మైసా శ్రీనివాస్ తెలిపారు జిల్లాలో తీవ్రమైన వేసవి దష్ట్యా ప్రజలు వేసవితాపం తట్టుకోవడానికి శీతల పానీయలు సేవిస్తున్నారని ఈ శీతల పానీయాలు నిల్వ తయారీలో తీవ్ర అపరిశుభ్రత ఉందని నాణ్యత లేకుండా కల్తీ కాలం చెల్లిన రంగులతో తయారు చేస్తున్నారని పేర్కొన్నారు అలాగే విచ్చలవిడిగా వెలిసిన బిర్యాని సెంటర్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పరిశుభ్రత పాటించడం లేదని నాణ్యత పాటించడం లేదని ఆ పదార్థాలు తింటే కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన వ్యక్తం చేశారు వినయ విధాలను అనారోగ్యం పాలు చేస్తున్న సెంటర్ల పై చర్య తీసుకోవాలని కోరారు ఆహార పదార్థాల కల్తీ ని తక్షణం అరికట్టాలని కోరారు.

బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-తొర్రూరు

బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న నావ అని, పార్టీ నేతల పై వచ్చిన అవినీతి ఆరోపణలు ఆ పార్టీ పతనానికి కారణమవుతున్నాయని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కడియం శ్రీహరి పాల్గొని ప్రసంగించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డిలతో కలిసి కడియం శ్రీహరి మాట్లాడుతూ తాను అవకాశవాదిని కాదని తనని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, తాను టిడిపిలో కలిసి పనిచేశామని, ఆ చనువుతోనే సీఎం కలిసి పని చేద్దామని కాంగ్రెస్ లోకి ఆహ్వానించాడని తెలిపారు. కాంగ్రెస్ పెద్దల ఆహ్వానం మేరకే నేను మా కుమార్తె కడియం కావ్య పార్టీలో చేరామని స్పష్టం చేశారు. ఎర్రబెల్లి మనవరాలు వయసు ఉన్న అమ్మాయిపై ఓడిపోవడం సిగ్గుచేటన్నారు. ఓడిపోయే పార్టీ నుంచి పోటీ చేయడం తగదని బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆఫర్ ను వద్దనుకున్నామని తెలిపారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి భారీ మెజారిటీ ఇచ్చిన మాదిరిగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇవ్వాలన్నారు. నా బిడ్డను వరంగల్ ప్రజల చేతుల్లో పెడుతున్నానని... ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, నర్యాటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, చాపల బాపురెడ్డి, విజయ పాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, ప్రసాద్‌రెడ్డి, బిక్షం గౌడ్, జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో సత్తాచాటాలి : ఎమ్మెల్యే

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధిక కోట్లు వేసి పాలకుర్తి సత్తా చాటాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో, పట్టణ పార్టీ ముఖ్యనాయకులతో కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ డోర్ లు తెరుస్తాం పాలకుర్తి లో బిఆర్ఎస్ ను ఖాళీ చేస్తాం, ఎంతో మంది టచ్ లో ఉన్నారు. చేర్చుకునే టైం వచ్చింది, ఊరూరా చేరికలను నిర్వహిస్తాం, కాంగ్రెస్ కండువాలు కప్పే పండుగ చేస్తాం.. పాలకుర్తిలో టిఆర్ఎస్ ఖాళీ చేస్తాం అని ఆమె అన్నారు. పాతవాళ్ళు ఎవ్వరూ.. అనవసరంగా ఆందోళన చెందవద్దని, మీరు పడిన కష్టం మాకు తెలుసు మీ.. వెంట మేముంటాము అని ధైర్యం చెప్పారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

హమాలీ కార్మికులకు ఉపాధితో కూడిన సమగ్ర చట్టం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బందం సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఏసీఎల్, ఏఎల్‌ఓకు వినతి పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ నిత్యం బరువులు మోసే హమాలీలకు ఎలాంటి పని భద్రత,సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా పాలకుల దష్టికి సమస్యలు తీసుకెళ్తున్నప్పటికిని పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఒకరోజు హమాలీలు సమ్మె చేస్తే ప్రజాజీవనం స్తంభించిపోతుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీ మిల్‌వర్కర్స్‌కు ఉపాధితో కూడిన సమగ్రచట్టం, సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు కనీస వేతనం నెలకి 26వేల రూపాయలు ఇవ్వాలని,పిఎఫ్, ఈఎస్ఐ,గ్రాట్యూటీ, బోనస్, ప్రమాదబీమా కల్పించాలని,50 సంవత్సరాల వయసు పైబడిన హమాలీలకు నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని, ఇండ్లు లేని హమాలీలకు పక్కా గృహాలు మంజూరు చేయాలని, హమాలీ కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ నాయకులు బచ్చలకూర సురేష్, పూసం రాజ్ కుమార్, లింగన్న,వెంకన్న మార్గాన్ని ఉపేందర్, వెంకన్న, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి స్వచ్ఛమైన తాగునీరు

- ఎస్పీ సుధీర్ రామ్నాథ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అధికారులకు సిబ్బందికి స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు గాని త్రాగునీటి ఫ్రిజ్జను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీ ర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు సోమవారం కార్యాలయంలో ఫ్రిడ్జను ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు పోలీసుయంత్రాంగం ఆయురారోగ్యాలతో ఉండాలంటే స్వచ్ఛమైన తాగు నీరు తాగాలన్నారు వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే అధికంగా తాగు నీరు తాగాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో ఆర్ఐ వెల్ఫేర్ సాంబా శివరావు ఈ వాటర్ రిఫ్రీజీరాటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ జోగుల చన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఆర్.ఐ వెల్ఫేర్ సాంబ శివరావు, ఆర్.ఐ సోమల్లు, ఆర్. ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పురపాలక ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడం తోపాటు పట్టణాభి వృద్ధికి బాటలు వేస్తున్నా మని మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కా ర్యాలయంలో ఆయన మాట్లాడుతూ పురపాలక ఆధ్వర్యంలో కల్పిస్తున్న సౌక ర్యాలు, పౌర సేవలు, తాగునీటి వంటి తదితర అంశాలపై చర్చిస్తున్నా మన్నారు. వేసవిలో పట్టణ దాహార్తి సమస్య లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పట్టణంలో నాలుగు వేలకు పైగా నల్ల కుళాయిలు ఉన్నాయని వాటికి నిత్యం 4.9 ఎంఎల్‌డి నీటి డిమాండ్ ఉండగా 3.03 ఎంఎల్‌డిల వరకు అందిస్తున్నామని వాటికి తోడు ఒక పురపాలక ట్యాంకర్ అందుబాటులో ఉన్నాయని రెండు బావుల ద్వారా రెండు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు నీటిని నింపి సరఫరాకు సిద్ధం చేశామన్నారు. ఇంకేమైనా వార్డులలో నీటి సమస్య ఉన్నట్లయితే కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

పశువుల అంగడిలో మౌలిక వసతులు కల్పించాలి : సీపీఎం



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లాలో అతిపెద్ద రెండవ అంగడిగా పేరుగాంచిన తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పశువుల సంతలో కనీస వసతులు లేక సంతకు వస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మూగజీవాలకు సంతలో నీటి తొట్లు ఉన్న అవి నిరుపయగంగా ఉంటున్నాయని నీరు లేక మూగజీవాలు దప్పికతో అల్లాడిపోతున్నాయని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలక మండలి స్పందించి పశువుల సంతలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలక మండలికి సంతలో పేరుకుపోయిన పలు సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ ఒక మహబూబాబాద్ జిల్లా నుండి కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి అనేకమంది వ్యాపారులు, రైతులు, పశువులు, గొర్రెలు, మేకలు అమ్మకం, కొనుగోలుకు అధిక సంఖ్యలో వస్తూ పోతూ ఉంటారని, ప్రతి మంగళవారం నిర్వహించే అంగడిలో పెద్ద మొత్తంలో మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతులైనత్రాగునీరు, నీడ,పరిశుభ్రత, మూగజీవాలకు ఉన్న నీటితొట్లలో నీరుతదితర వాటిని ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా చుట్టూ ప్రహరీ గోడ, గేట్లు లేకపోవడం వల్ల రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు సంత అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి పశువుల సంతలో గేట్లు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతి పత్రం తీసుకున్న మున్సిపల్ చైర్మన్ స్పందించి మాట్లాడుతూ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పాలక మండలి తో చర్చించి మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తామని హామీ ఇచ్చారు.

వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల నాయకులు మర్క సాంబయ్య, తిమ్మిడి రవి, స్వామి, దర్గయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గంలో అభివద్ధి పనులు పారదర్శకంగా జరగాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హెచ్చరించారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్ పనులను ఆమె కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం రూ.3.50 లక్షలు మంజూరు అయిందని, కాంట్రాక్టర్ ఇరిగేషన్‌లో ఫిలర్లు కట్టి పనులు పూర్తి చేయకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మినీట్యాంక్‌బండ్ పనులను నాణ్యత లేకుండా చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో అవకతవకలు చేసిన వారిపై చర్యలు తీసుకొని ఆ పనులు రద్దుచేసి కొత్త టెండర్లు వేసి పనులు మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి అభివద్ధి పనులకు విడుదలైన ప్రతి పైసా పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కాంగ్రెస్ నిరంజన్‌రెడ్డి, నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, కర్నే నాగజ్యోతి, కొలుపుల శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, విజయ పాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,ప్రసాద్ రెడ్డి, బిక్షం గౌడ్, జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,శ్రావణ్ కుమార్, ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, అనిల్, నల్లపురాజు, సురేష్, మనోహర్, కిషన్ యాదవ్ పాల్గొన్నారు.

అత్తపై దాడి కేసులో కోడలు అరెస్టు

నవతెలంగాణ-గార్ల

అత్తపై దాడి చేసిన ఘటనలో కోడలును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని చిన్న సరిహద్దు తండ గ్రామానికి చెందిన తేజావత్ అచ్చాలి అనే మహిళ ఆమె కోడలు తేజావత్ గంగ కు మధ్య భూమి విషయంలో గత అయిదు నెలల క్రితం జరిగిన తగదాలో కోడలు గంగ తన అత్త అచ్చాలి ని రాయితో కొట్టి గాయపరిచి నట్లు తెలిపారు. బాధితురాలు అచ్చాలి కూతురు బానోత్ సోమీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితురాలు తేజావత్ గంగను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం జిల్లా కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని కల్వల గ్రా నవ యువ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ గంట సంజీవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొంతం శ్రీను, పెరమండ్ల ఎల్లా గౌడ్ ,లింగాల పిచ్చయ్య, గంట బాలకృష్ణారెడ్డి, చందా గోపి, కుదురుపాక సందీప్, దేగల ప్రశాంత్, గొడుగు ఉమేష్ ,సామల చందు, కిట్టు, శ్రీధర్, ఏకాంబరం, రాజశేఖర్, గణేష్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో సమస్యలపై చర్చేది

నవతెలంగాణ-దంతాలపల్లి



మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం లో సర్వసభ్య సమావేశం సోమవారం నామమత్రంగా సాగింది. పూర్తి స్థాయిలో అధికారులు సమావేశానికి తూతూ మంత్రంగా హాజరు కావడంతో తూతూ మంత్రంగానే నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది. మండల సర్వసభ్య సమావేశానికి పూరిస్థాయిలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, హాజరు కాకపోవడంతో ప్రజా సమస్యలను వివరించే వారే లేరని అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మండల పరిషత్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు మండల సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై కానీ అభివద్ధిపై కానీ సామగ్రంగా చర్చ జరిగిన దాఖలు లేవని వాపోతున్నారు. మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి, జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు. సర్వసభ్య సమావేశంలో అభివద్ధి పనులకు వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరు పై సమావేశంలో ఇప్పటివరకు ఎవరు అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడంలేదని ప్రజలు చెబుతున్నారు. దీని వల్ల సర్వసభ్య సమావేశం ప్రతిసారి నామమాత్రం గానే జరుగుతుంది. మండల సర్వసభ్య సమావేశంలో కొందరు అధికారులు మాత్రమే సమావేశం ఏర్పాటు చేసుకొని వారు మాత్రమే నామమాత్రంగా వివరాలు చెప్పుకొని గంట సమయంలోనే సమావేశం ముగించుకుంటున్న పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి. ఇప్పటివరకు జరిగిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికీ తెలియవు. ఈ సమావేశంలో సమస్యలపై చర్చకు దారి తీసే నాయకులే మండలంలో కరువయ్యారు. మండలంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలిసే పరిస్థితి లేదు. కాబట్టి ఇప్పటకైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు, వాటి అభివృద్ధి, వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మిత్రుడికి కుటుంబానికి ఆర్థిక చేయుత..

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని తిరుమలపురం గ్రామానికి చెందిన చిన్న నాటి స్నేహితుడు, బ్యాచ్‌మేట్ గోపగాని సురేందర్ హన్మకొండలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. సోమవారం సురేందర్ కుటుంబాన్ని 2006-2007 10వ తరగతి బ్యాచ్ మిత్రులు రూ.10వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బండి రాజు, ముస్కె చిరంజీవి, పుదరి మహేందర్, గురుకుంట్ల కిరణ్, నేపాలీ రాకెష్, బి అనిల్, మూడెత్తుల మహేందర్, ప్రభు, కె.కిషోర్, గాజే. సురేష్, లక్ష్మణ్, జితేందర్, రఘుపతి,షఫీ, శ్రీను,రాజ్ కుమార్, డీ.సురేష్, రఘుపతి, బి రాము, శ్రీపతి రాజు, బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి : చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజిని

నవతెలంగాణ-గోవిందరావుపేట



అందరూ బాల్య వివాహక నిరోధక చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని చైల్డ్ లైఫ్ లైన్ కౌన్సిలర్ రజిని అన్నారు. సోమవారం మండలం లోని దుంపల గూడెం అంగన్‌వాడీ కేంద్రంలో బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ దీప, బి రుక్మిణితో కలిసి రజిని, కేస్ వర్కర్ నాగమణి హాజరై మాట్లాడారు. బాల్య వివాహ నిరోధక చట్టం, బాలలపై లైంగిక నేరాల రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాలల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, కార్యదర్శి సాంబమూర్తితో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య తలెత్తొద్దు'



నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవి పూర్తయ్యే వరకు పక్కా ప్రణాళికతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి మిషన్ భగీరథ, ఇంట్రా, మునిసిపల్, విద్యుత్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓలతో జిల్లాలో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాగునీటి సరఫరా పర్యవేక్షణకై రాష్ట్ర స్థాయి అధికారులను జిల్లాలకు నియమించిందని తెలిపారు. నీటి సరఫరా పైప్ లైన్ తదితర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను తన దష్టికి తేవాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. గతేడాదికంటే తక్కువ వర్షపాతం నమోదవ్వడంతో మంచినీటి సమస్య ఏర్పడిందని అన్నారు. రానున్న రెండు నెలలు మంచినీటి సరఫరాకు అత్యంత కీలకమని, ప్రత్యేక దష్టి సారించి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అదనంగా నీటినిం వినియోగిస్తున్న ప్రాంతాలల్లో నియంత్రణ చర్యలు చేపట్టేందుకు గేట్ వాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడారు. జిల్లాలోని ఒక మున్సిపాలిటీ, 241 గ్రామ పంచాయతీలకు భీం గన్ పూర్ (గొల్ల బుద్దారం), రామప్ప, గన్ పూర్, భీం గన్పూర్ (కోనం పేట) పంప్ హౌస్‌లు ద్వారా తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రెండు నెలలు నీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీని 6 జోన్లుగా విభజించి మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి కాకుండా 68585 మంది జనాభా ఉన్నారని, 13717 మిషన భగీరథ కుళాయిలు, 3347 సింగరేణి కుళాయిలు ద్వారా ప్రతి రోజు మంచి నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 81 బోర్ వెల్స్, 30 చేతి పంపులు, 2 ట్యాంకర్ల అందుబాటులో ఉన్నాయన్నారు. 21 అక్రమ నీటి కుళాయిలు గుర్తించి తొలగించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 14 ఫిర్యాదులు రాగా పరిష్కరించామన్నారు. జిల్లావ్యాప్తంగా 624 ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులు, 1263 బోర్ వెల్స్, 1739 చేతి పంపులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. 17.894 కిలో మీటర్ల ఇంట్రా పైపు లైన్లు ఉన్నాయని తెలిపారు. 9 మండలాల్లో ఎస్డీఎఫ్, డిఎం ఎఫ్టి, గ్రామ పంచాయతీ నిధులు 3.91 కోట్లుతో 416 చేపట్టామని వాటిలో 360 పనులు పూర్తి కాగా 9 పనులు పురోగతిలో ఉన్నాయని, 47 పనులు చేపట్టాల్సి ఉదన్నారు. రానున్న వారం రోజుల్లో అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంచి నీటి పరీక్షలకు క్లోరోస్కోప్ లు అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్సూర్, జెడ్పి సీఈవో విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ నరేష్, సీపీఓ శామ్యూల్, మత్స్యశాఖ అధికారి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వదీప్తిలో ముందస్తు ఉగాది వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఉగాదిని పురస్కరించుకుని సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఎం.కె సుదర్శనన్ మాట్లాడుతూ.. నేటి నుంచి క్రోదినామ తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో సీఐ నరేష్‌కుమార్ పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్లలో సోమవారం భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనను సాధారంగా ఆహ్వానించి అభిషేకం అర్చన నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.

'శ్రీనారాయణ'లో ఉగాది సంబరాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్‌లో సోమవారం కరస్పాండెంట్ భానుచందర్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మండల ప్రజలకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు, శ్రేయోభిలాషులందరికీ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉగాది పచ్చడి తయారు చేసి అందరికీ అందించారు.

మల్లూరులో ఫారెస్ట్ అధికారుల పూజలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనసింహస్వామి దేవస్థానంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్, తాడ్వాయి ఎఫ్ఆర్ఓ సత్తయ్య ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు రాఘవాచారి, రాజశేఖర శర్మ ఈశ్వర్ చంద్ ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి వారికి అర్చన చేసి స్వామి విశిష్టత, స్థల పురాణం వివరించి స్వామి వారి శేషవస్త్రాలు అందజేసారు. మంగపేట రేంజ్ డీఎఫ్ఆర్ఓ కోటేశ్వర్, ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

'జిల్లా కలెక్టర్‌కు ఉగాది శుభాకాంక్షలు'

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా సోమవారం టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీఓఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోల రాజు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పోలు రాజు మాట్లాడుతూ ఉద్యోగులు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్యాలాల్ నాయక్, ఉపాధ్యక్షులు కుమారస్వామి, గడ్డం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందుల్లేకుండా చూడడమే లక్ష్యం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తాగునీటి సమస్యలను అధిగమించడానికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఎండ తీవ్రత మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను వధా కాకుండా వాడుకోవాలని సూచించారు. తాగునీటికి, వ్యవసాయ ఇబ్బందులు పరిష్కరించడానికి ఇరిగేషన్ అధికారులతో తమ మంత్రులు అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. పూర్తిస్థాయిలో వేసవిలో ఏర్పడే సమస్యలను అధిగమించడానికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంథని లో సైతం రానున్న రోజుల్లో ఫిల్టర్ బెడ్ పునరుద్ధరిస్తామని అన్నారు. ప్రజలకు ఏమైనా అసౌకర్యాలు ఉంటే మున్సిపల్ చైర్మన్, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి'

నవతెలంగాణ - ములుగు



జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని నీటి సరఫరా పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి గోపి అన్నారు. సోమవారం ములుగు కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి శ్రీజ, సీహెచ్ మహేందర్ జితో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. వేసవి దష్ట్యా ప్రజలకు తాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్ల నీటి ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే 24 గంటల్లోపు నీటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చివరి ఇంటి వరకు తాగు నీరు చేరేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీరు అందించడం కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని అన్నారు. మూడు ఇంటెక్ వెల్స్ ద్వారా జిల్లాలో అన్ని గ్రామాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీటి సమస్యలు, నీటి వనరులపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, డీఆర్డీఏ శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి తుల రవి, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప పాల్గొన్నారు.

సర్వమత సామరస్యానికి ప్రతీక 'ఇఫ్తార్' : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం



సర్వమత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రం శివారులోని కొత్తపల్లి లోని మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటే మియా ఇంటిలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆయన మాట్లాడారు. రంజాన్‌ను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, నాయకులు గాజర్ల అశోక్, కట్టంగూరి రామనర్సింహారెడ్డి, ఎంపీటీసీ కాలియా సాగర్,ముస్లిం సోదరులు ఎస్ కే యాకూబ్, రజాక్, జానీ, పాష ,రబ్బాని, లాలు, బియబాని నవీన్ , బాబా, నన్నే సాబ్ ,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్.వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కోఆప్షన్ సభ్యులు చోటేమియా, సొసైటీ చైర్మన్‌లు కన్నెబోయిన కుమార్‌యాదవ్, గండ్ర సత్యనారాయణరెడ్డి నాయకులు ఎర్రబెల్లి రామేశ్వరరావు వడ్లకొండ నారాయణగౌడ్, దూడపాక దుర్గయ్య అఖిల్, శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్

నవతెలంగాణ - ములుగు

పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ(యూ) నేత ఎండి సర్వర్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్ అన్నారు. ఎండి సర్వర్ 37వ వర్ధంతి సందర్భంగా సోమవారం రామచంద్రపురం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద కుటుంబ సభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు కలిసి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం ములుగు ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మామిడిపెల్లి రమేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు సర్వర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

జీఓ-1334ను ఉపసంహరించుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ - ములుగు

అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కేవలం రూ.లక్ష, ఆయాకు రూ.50,000 ఇచ్చి రిటైర్మెంట్ చేస్తామని ఇచ్చిన జీఓ-1334ను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక డీడబ్ల్యూఓ కార్యాలయంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్‌కు రూ.2లక్షలు, ఆయాకు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఇస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ 1334 ద్వారా తక్కువ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. 65 సంవత్సరాలు నిండిన టీచర్లు ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందన్నారు. యధావిధిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు కనీస వేతనం రూ.26 వేలు, పని భారం తగ్గించడం, ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు, పెన్షన్,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతం వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకటరమణ, సడాలమ్మ, జమున రాణి, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

వారంలోగా వివరాలు అందజేయాలి : జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ ఉపాధి హామీ పనులు, వాటికి చెల్లించిన బిల్లులు, చెల్లించాల్సిన బిల్లులు, లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వివరాలు వారంలోగా అందచేయాలని ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్ష నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. రేగొండ, గోరికొత్తపల్లి మండలంలోని 35 గ్రామ పంచాయతీల మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాలేదని వినతి పత్రం అందచేశారని, నివేదిక అందజేస్తే బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25లక్షల మొక్కలు నర్సరీల ద్వారా అందించామని ఈ సంవత్సరం 30 లక్షలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 54 బృహత్ పల్లె ప్రకతి వనాలను ఏర్పాటు చేశామని వాటిలో మొక్కలు చనిపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, డీపీఓ నారాయణరావు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు అందించాలి

నూతనంగా ఇసుక రీచ్‌లు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం నుంచి రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణం కొరకు గ్రామ పంచాయతి కార్యదర్శి ద్వారా తహసీల్దార్‌కు ప్రతిపాదనలు పంపితే అనుమతులు జారీ చేయాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేస్తే సరిపోతుందన్నారు. ఆర్డీఓ, తహసీల్దార్, ఇరిగేషన్, భూ గర్భ జలశాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్, పోలీసు, రవాణాశాఖ అధికారుల ద్వారా రీచ్‌లు ఏర్పాటుకు నివేదికలు అందచేయాలని అన్నారు.

ఇష్టారీతిన ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత ఫైళ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మైనింగ్ ఏ డి జయరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

'పే బ్యాక్ టు ద సొసైటీ'ని ఆచరించాలి

సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ణ



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఉన్నత స్థితికి చేరుకున్న ప్రతి గిరిజన బిడ్డ అంబేద్కర్ చెప్పినట్లు పే బ్యాక్ టు ద సొసైటీ అనే నినాదాన్ని అనుసరించాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కర్ణనాయక్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హోటల్ స్వాగత్ గ్రాండ్‌లో జాతీయ షెడ్యూల్ ట్రైబ్ కమిషన్ సభ్యులుగా జాటోత్ హుస్సేన్ నాయక్‌ను నియమించగా ఆయనను అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గోళ్ళ రమేష్, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (రి.నెం. 330/2021) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం(ఐఆర్ఎస్), రైల్వే ప్రిన్సిపల్ కమర్షియల్ ఆపరేషన్స్ మేనేజర్ నాగ్య(ఆర్‌టిఎస్), టీఎస్‌పీఎస్సీ సభ్యులు రామ్మోహన్, ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, డీన్ అర్జున్, తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, వెంకన్న (ఐఆర్‌టిఎస్), చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్(రైల్వే) తావురియా, జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ, జనరల్ సెక్రెటరీ హరి రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలు, తండాల్లో, గూడేల్లో గిరిజనుల అభివృద్ధికి ఉన్నత స్థితిలో ఉన్న ప్రతి గిరిజన ఉద్యోగి, వ్యాపారవేత్తలు చేయూతనందించాలన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల్లో రివ్యూ నిర్వహించి ప్రభుత్వాలతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. పార్టీలు, ఉప కులాలు, ఏరియాలకు అతీతంగా గిరిజనుల అభివద్ధికి పాటుపడాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-చిట్యాల

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని ముచ్చినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం రేగొండ మండలం కోటంచ గ్రామానికి చెందిన నాగుల శివ(22) పని నిమిత్తం టూ వీలర్ పై వెంకటేశ్వర్లు పల్లి మీదుగా కోటంచకు వెళుతున్నాడు. ఈ క్రమంలో బైక్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడగా శివ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మతి చెందాడు. సంఘటనా స్థలాన్ని స్థానిక సెకండ్ ఎస్సై శకాహాన్ చేరుకొని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

ఇద్దరిపై కేసు : ఎస్సై శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని చల్లగరిగా గ్రామ శివారులో వాహన తనిఖీ చేపట్టారు. అనుమానస్పదంగా ఉన్న బొలెరో వాహనం తనిఖీ చేయగా 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభించగా వాహనాన్ని పట్టుకొని జూకల్ గ్రామానికి చెందిన సౌడా కిషన్ వాహన డ్రైవర్ చిలపాక లపై కేసు నమోదు చేశారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి : డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ - ములుగు



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని డీఎంహెచ్‌ఓ అప్పయ్య అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ 10 ఆరోగ్య సూత్రాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ప్రతిరోజు 30 నిమిషాలు శారీరక శ్రమ, సహజ సిద్ధమైన ఆహార పదార్థాలు తీసుకోవడం, మూడుసార్లు ధ్యానం తదితరవి పాటించాలని అన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు దూరంగా ఉంటూ సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొత్తగా నియమితులైన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, నర్సింగ్ ఆఫీసర్స్, ఎన్‌సిడి నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్‌పై వరంగల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ శిక్షణ ఇచ్చారు. ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ పవన్ కుమార్ వడదెబ్బ నివారణ పట్ల అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలలో ఆశా కార్యకర్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లను నిల్వ ఉంచుకోవాలని, అవసరమైన వారికి వితరణ చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్లు వంగేటి వెంకటేశ్వర్లు, సంపత్ రావు, హెల్త్ ఎడికేటర్ సంపత్, భాస్కర్, ఎన్‌సీపీడీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తేనే విజయం : డాక్టర్ నమ్రత

నవతెలంగాణ - ములుగు

ప్రతి వ్యక్తి ఒత్తిడిని జయించినప్పుడే విజయం సాధ్యమవుతుందని స్థానిక ములుగు ఏరియా ఆస్పత్రి సీనియర్ డాక్టర్ నమ్రత దేవులపల్లి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగులో ఐక్యూఏసి కన్వీనర్ శ్రీకాంత్, హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 'స్ట్రెస్ మేనేజ్మెంట్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరు టైం మేనేజ్మెంట్, బలమైన ఆహారం, సానుకూల దక్పథం, యోగా వంటివి పాటించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా కళాశాలలో వివిధ కమిటీల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఏరియా హాస్పిటల్ సైకాలజిస్ట్ పోరిక కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రాణయామం వంటివి తోడ్పడతాయని సూచించారు. కళాశాల ఐక్యూఏసి కన్వీనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పుస్తక పఠనం, మంచి స్నేహితులు, విజ్ఞులైన గురువుల మార్గదర్శకత్వంతో ఒత్తిడిని జయించొచ్చని అన్నారు. కళాశాల హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించడానికి కళాశాల హెల్త్ క్లబ్‌అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం వెంకన్న, అధ్యాపకులు రజనీలత, డాక్టర్ యాకూబ్, డాక్టర్ సమ్మయ్య, డాక్టర్ మహేందర్, డాక్టర్ నాగమణి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ విజేత, డాక్టర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | ఏప్రిల్ 09, 2024 | www.navatelangana.com

న్యాయం జరగకుంటే చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



నవతెలంగాణ - ములుగు

స్థానిక పోలీస్ స్టేషన్లో న్యాయం జరగక పోతే తన దృష్టికి తీసుకొస్తే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగని కొందరు బాధితులు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ను పోలీస్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులను పట్టించుకోకపోయినా, తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోకపోయినా తప్పక చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలిసు కార్యాలయంలో సంబంధిత వాల్ పోస్టర్‌ను అవిష్కరించి ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. నేటి యువత డ్రగ్స్ దుష్పరిణామాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించాలని అన్నారు. జిల్లాలోకి



మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో అతిపెద్ద సవాలుగా మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు ఉంటాయని, వీటిని నియంత్రించేందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



కాటారం డీఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రామకష్ణ, ఎస్బి ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్, టాస్క్ ఫోర్స్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, జిల్లా పరిధి ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులు పెండింగ్ ఉండొద్దు

భూపాలపల్లి టౌన్ : బాధితుల ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలిసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 12 ఫిర్యాదులను బాధితుల నుంచి ఎస్పీ స్వీకరించారు. సివిల్ సమస్యలను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. శాంతి భద్రతలు, ఇతర సమస్యలపై బాధితులు తీసుకొచ్చే ఫిద్యాదులు పరిశీలించి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.

మాలల అభివృద్ధికి పాటుపడాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ

నవతెలంగాణ-గణపురం

ప్రజా ప్తినిధులు అధికారులుగ్రామాల అభివద్ధికి పాటుప డాలని ఎంపీపీ కావాటి రజిత రవీందర్ అన్నారు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండల తీవ్రత విపరీతంగా ఉన్న దశ్య గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అంతేకాక వలసలు నివారించేందుకు పెట్టిన ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించాలన్నారు. ఈ పని ప్రదేశంలో కూలీలకు ఆసుపత్రి సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు అధికారులు ప్రతిరోజు సమయం పాలన పాటించి వారి ఆఫీసు లకు రావాలన్నారు. ఆసుపత్రి సిబ్బంది ప్రతిరోజూ అందుబాటులో ఉండాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఎలక్ట్రిసిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి కరెంటు కోతలు లేకుండా చూడాలన్నారు అగ్రికల్చర్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు రైతులకు కావాలసిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు రైతుల పంట పొలాలకు సకాలంలో నీరు అందేలా ఐబి అధికారులు అం దుబాటులో ఉండి వారి పంటలు ఎండిపోకుండా చూసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్, తహసిల్దార్ మురళీధర్ రావు, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ చోటే మియా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాలనీలో మోరిపై కూలిన పైకప్పు

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ భారత్ గ్యాస్ గోదాం ముందు నుండి కాలనీ లోపలికి వెళ్ళే రోడ్డు (బోరింగ్ లైన్) మోరి పైకప్పు దెబ్బతిని ఇనుప ఊచలు తేలి రంధ్రం పడింది. రంధ్రం పెద్దగా ఉండడంతో చిన్నపిల్లలు ఆడు కుంటూ , మోరీ దాటే సమయంలో దానిలో పడే ప్రమాదం ఉం దని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వాహన రాకపోకలకు ఆటంకంగా మారింది. వార్డు కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు దష్టి సారించి వెంటనే మోరీ పైకప్పును ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సమావేశం

నవతెలంగాణ-గణపురం

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవోఎల్ భాస్కర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అమ్మ ఆదర్శ కమిటీ చురుకుగా పని చేయాలన్నారు విద్యార్థుల మౌలిక సదుపాయాలు పాఠశాల అభివద్ధి మరుగుదొడ్ల తదితర వాటిపై సమీక్షించారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతలెంగాణ-మహాదేవపూర్

అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో కుల సంఘ నాయకుల ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బెల్లంపల్లి సురేష్, ఉపాధ్యక్షుడిగా దుర్గం పోశన్న, ప్రధాన కార్యదర్శిగా గడ్డం స్వామి, కోశాధికారిగా మెరుగు లక్ష్మణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాల్వేని రాములు, సంయుక్త కార్యదర్శిగా పంత కాని శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమని ప్రపంచ మేధావి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. సమాజంలోని అసమా నతలను తొలగించ డానికి అందరికి ఆమోదయోగ్యమైన చట్టాల ను అందించిన మహనీయుడని కొనియాడారు. పేద, ధనిక అనే భావం లేకుండా ప్రతి ఒక్కరం సమానం అనే భావన కల్పించేందుకు కృషి చేశారన్నారు.

ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు

నవతలెంగాణ-మహాదేవపూర్

మహదేవ్పూర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం మహాదేవపూర్ గ్రామానికి సంబంధించిన ట్రాక్టర్లకు అలర్ట్ ఇండికేషన్‌కు సంబంధించిన రేడియం స్టిక్కర్లు అంటించడం జరిగింది. రేపటి నుండి రేడియం స్టిక్కర్లు, నంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్ల పైచర్యలు తీసుకోబడతాయని అన్నారు. ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్ కి రేడియం స్టిక్కర్స్, నెంబర్ ప్లేట్స్ అంటించాలని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు

తప్పుడు ప్రచారాలు సహించబోం

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్

నవతెలంగాణ-మంగపేట

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించబోమని యూత్ కాంగ్రెస్ మండల శాక అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేందర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా నిలదీసిన వ్యక్తులపై తప్పుడు ప్రచారం చేస్తున్న ములుగు ఏరియ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్ పైన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశాడు. ఆదివారం రాత్రి జీవంతరావుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గూర్చి రవిచందర్ ఎన్ని సార్లు ఫోన్ చేసిన డాక్టర్ జగదీష్ స్పందించక పోవడమేగాక కావాలని మా నాయకుడు రవిచందర్ పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డాడు. మొదట అనుచిత వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టి, నిర్లక్ష్యపు మాటలు మాట్లాడిన డాక్టర్ జగదీష్ ఆ తర్వాత రవిచందర్ మాట్లాడిన మాటలను మాత్రమే రికార్డ్ చేసి కావాలని సోషల్ మీడియ వేదికగా తప్పుడు ప్రచారాలు చేశాడని తెలిపాడు. విధులు సక్రమం గా నిర్వర్తించక పోవడమే గాక ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయ త్నం చేసిన ములుగు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ జగదీష్ పై ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.



వెల్లువిరిసిన వసంత రుతువు

చిగురించిన పచ్చని చిగుళ్లు

పల్లెల్లో జరగనున్న తెలుగు సంవత్సరాది సంబరాలు

నేడు ఉగాది పండుగ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రమైన ఉగాది పర్వదిన వేడుకలను నేడు మంగళవారం శ్రీ కొదినామ సంవత్సరాన్ని పురస్కరిం చుకుని తెలుగు సంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించుకొ నున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు.పల్లెల లోగిళ్ళలో పచ్చదనం,రైతన్నలు ఏరువాక ప్రారంభానికి సూచికగా,అరు షడ్రుచులతో పచ్చడి, పిండి వంటకాలు తదితరవి ఉగాది పర్వదినాన్ని రైతులు ఘనంగా జరుపుకుంటారు.అ న్ని వర్గాల ప్రజలు ఉగాది ఉత్సాహంలో ఉరకలేసి పల్లె,పట్నం తేడా లేకుండా వసంత ఋతువు ప్రారంభోత్సవంతో ఉగాది పచ్చళ్ళు నోరూరించనుంది. వేగువజామునే మహిళలు నిద్రలే చి తమ ఇంటి ఎదుట వాకిళ్ళు శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులతో అలంకరించనున్నారు.ప్రతి ఇంట్లో పచ్చని మామిడి తోరణాలు, రంగురంగుల పులదండలు వెల్లివిరుస్తాయి. పిల్లలు,పెద్దలు తెలుగు సాంప్రదాయం వెల్లివిరిచేలా తెలంగాణ సాంస్కతి చాటేలా దుస్తులు ధరించి సందడి చేయనున్నారు. ఉదయం ప్రతి ఇంట్లో షడ్రుచుల ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడి చేసుకొని అరగించనున్నారు. వేకువజామున పిల్లలు, పెద్దలు నువ్వుల నూనెతో తలంటుకొని స్నానాలు ఆచరించి కంకణాలు ధరించి కొత్త పాత్రలో కొంగొత్త మామి డి కాయలు, కొత్త చింతపండు, కొత్త బెల్లం, వేప పూవు,ఉప్పు,కారంతో కలిసి నోరూరించే ఉగాది పచ్చడి తాగనున్నారు.ఉగాది పచ్చడి సర్వ రోగాలకు నిరోధించడానికి పని చేస్తోందని ప్రజల ప్రగాఢ నమ్మకం.

నేడు ఉగాది పంచాంగ శ్రవణం

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాధాకష్ణ గీతా మందిరం లో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు, ధర్మ ప్రచార పరిషత్ తిరుపతి వారి సౌజన్యంతో భూపాలపల్లి ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు , శ్రీరామ ఉత్సవాలకు సంబంధిం చిన ఫ్లెక్సీని, కరపత్రాలను ఆవిష్కరించారు. కష్ణ కాలనీ గీతా మందిర్ లో క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆజంనగర్ పేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ధర్మ ప్రచార పరిషత్ జయ శంకర్ జిల్లా సభ్యులు వంగల నరసింహతో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు రామాయణ సప్తాహ కార్యక్రమం ద్వారా బ్రహ్మశ్రీ రాఘవేంద్రరావు రామాయణ ప్రవచనం వారం రోజులపాటు ఉంటుందని , ఈ నెల 17న సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవం గీతా మందిర్లో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరిగుతుందని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

తాడిచెర్లలో చలివేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మండల ప్రత్యేక అధికారి అవినాష్ ఆదేశాల మేరకు మండల ఎంపీడీఓ కే. శ్యాంసుందర్ మండల కేంద్రమైన తాడిచెర్ల, వళ్లెంకుంట గ్రామాల్లో సోమవారం చలివేంద్రాలను ప్రారం భించినట్లు పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు వేసవి ఎండల తీవ్రత దష్ట్యా గ్రామ ప్రజల సౌకర్యార్థం ,ప్రయాణికుల కోసం, బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలు,ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక మంలో గ్రామాల ప్రజలు,గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పిఏకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

తండ్రిని కోల్పోయి భాధ పడుతున్న మంత్రి సీతక్క పిఏ సతీష్ కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాక అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యం లో సోమవారం మణుగూరు బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు పిఏ సతీష్ గహానికి వెళ్లి అతని తండ్రి బండారి వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆక రాధాకష్ణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, సింగిల్ విండో డైరెక్టర్ కోడంబాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలి

వైఆర్‌జి కేర్ సంస్థ లింక్ వర్కర్ టి కిషన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలని వైఆర్‌జికె సంస్థ లింక్ వర్కర్ టి కిషన్ అన్నారు. సోమవారం మండలం లోని పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ డే మీటింగ్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ మధు ఆధ్వర్యంలో జరిగింది. కిషన్ హాజరై హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహనా కల్పించడం



జరిగింది. ఏమన్నా సందేహం వస్తే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీటీసీ కేంద్రం లో పరీక్ష చేయించు కోవాలన్నారు. ప్రాణాంతకమైన హెచ్ఐవి సురక్షితం కానీ లైంగిక సంబంధాలు వల్ల, కలుషతమైన సూదులు ఇంజక్షన్‌ల ద్వారా పరీక్షంచని రక్త మార్పిడి వల్ల, హెచ్ఐవి గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు హెచ్ఐవి /ఎయిడ్స్ పట్ల అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. హెల్త్ సూపర్ వేజర్లు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వర్తించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

డాక్టర్ల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తే కావాలని ప్రతిపక్ష నేతలు దాన్ని రాజకీయం చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న డాక్టర్లు సరైన సమ యా నికి సక్రమంగా విధులు నిర్వర్తించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యా దవ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమ వా రం ఏర్పాటు చేసిన సమావేశంలో రవి యాదవ్ మాట్లాడారు. జీవంతరావుపల్లి గ్రామా నికి కూలీ పని చేసుకోవడానికి వచ్చిన రవీందర్ అను వ్యక్తి అనుకోకుండా ప్రమాదానికి గురి అవగా జిల్లా ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారని అ న్నారు. ప్రథమ చికిత్స చేయడానికి కనీసం ఒక్క డాక్టర్ లేడని, పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు రవిచందర్, వైద్యశాల సుపరిండెంట్ జగదీ ష్‌కి ఫోన్ చేయగా సమయానికి స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. కావాలని సామాజిక మాధ్యమాల్లో పెట్టి ప్రతిపక్ష నేతలతో కలిసి రాజకీయం చేశాడని ఆరోపించారు. ప్రభు త్వ ఆసుపత్రిలో డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునినపల్లి కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొంతల వేణు యాదవ్, సురేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను రాజకీయం గా ఎదగకుండా అణచివేసే ప్రయత్నం చేస్తుం దని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులను ఓడిస్తామని మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మడిపల్లి శ్యాంబాబు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కరుణాకర్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం బస్టాండ్ ఆవరణలో రహదారిపై బైఠాయించి సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దండోరా ఉద్యమ దళపతి మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టడం జరిగిం దన్నారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు ఉండగా ఒక సీటు కూడా మాదిగలకు కేటాయించ కపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాలల పార్టీగా మారిందన్నారు. మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుంది అన్నారు. మాదిగ జనాభా 75% ఉన్నప్పటికీ ఒక సీటు కూడా కేటాయించకపోవడం అనిచవేతలో భాగమే అన్నారు. ఇకనుండి సీఎం రేవంత్ రెడ్డి ప్రభు త్వాన్ని అనగదొక్కే ఆలోచనలోనే ఉంటామన్నారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు ఎం పెళ్లి శంకర్ అత్కూరి లక్ష్మణ్, మంగపేట మండల అధ్యక్షుడు ఏంపెల్లి మల్లేష్, సురేష్, జాషువా రాజు శ్రీరాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెంచు కుటుంబాల్లో వెలుగు నింపుతున్న ఆర్డిటి సంస్థ

సంస్థ ప్రతినిధి కన్నంపల్లి లక్ష్మయ్య

నవతెలంగాణ-గణపురం

చెంచు కుటుంబాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆర్డిటి సంస్థ ప్రతి నిధి కన్నంపల్లి లక్ష్మయ్య తెలిపారు సోమవారం మండల కేంద్రంలో నవ తెలంగాణతో మాట్లా డుతూ మానవసేవయే మాధవ సేవగా అను నినాదంతో 2016 లో ఆర్డిటి సంస్థ స్థాపించడం జరిగిందన్నారు ఏప్రిల్ 9 ఆర్డిటి ఫౌండర్ విన్సెంట్ ఫెర్రర్ పుట్టినరోజు సందర్భంగా వివిధ గ్రామా లలో ప్రజలు జయంతి ఉత్సవాలను జరుపుకుం టున్నట్లు తెలిపారు. పక్కా గృహ నిర్మాణం. భూపాలపల్లి జిల్లాలో 19 చెంచు గ్రామాలకు గాను 14 చెంచు గ్రామాలలో ఇల్లు లేని నిరు పేదలకు 271 ఇల్లు పక్క గృహ సముదాయాన్ని నిర్మించి వారి కుటుంబాలకు భరోసా కల్పించా



మన్నారు. వారి పిల్లల విద్య వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రస్తుత సమాజంలో వారిని గౌరవింపబడే విధంగా చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలలో ఫర్నిచర్ డెవలప్మెంట్, ఈ సంవత్సరం ఆర్డిటి సంస్థ సహాయంతో పాటు కురియ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా విరాళాలు స్వీకరించామని అన్నారు. భూపాలపల్లి ములుగు జిల్లాలోని ఉన్న గ్రామీణ ప్రభుత్వ స్కూల్స్ లో స్కూల్ ఫర్నిచర్స్ అండ్ పిక్చర్స్‌లో భాగంగా 17 స్కూల్ కి 445 సిట్టింగ్ డ్యూయల్ డెస్కులు, 23 స్కూల్ కి సెల్ఫ్ బుక్ రాక్స్ 101, ఏడు స్కూల్స్ కి స్పోర్ట్స్ మెటీ రియల్ అందించమన్నారు. ఇలా అనేక సేవలం దించినట్లు తెలిపారు. మైలారం జడ్పీహెచ్ఎస్, చిట్యాల తెలంగాణ వెల్ఫేర్ ఎస్సీ గర్ల్స్ స్కూల్, మేడారం ఏహెచ్ఎస్‌గర్ల్స్, తాడు వాయి ఏహెచ్, నల్లగొండ జడ్పీహెచ స్కూల క్రీడా ప్రాంగణాలను తయారు చేయిస్తూ మెటీ రియల్ ను అందించామన్నారు. ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ స్వరూప, హెల్త్ ఆర్గనైజర్ కవిత పాటుగా ఘనపూర్ గ్రామ సీడీసీ జంపయ్య మైలారం గ్రామ సీడీసీ బద్రి రామంజపూర్, చెంచు కాలనీ అనసూయమ్మ సత్యం తదితరులు పాల్గొన్నారు.

వడ దెబ్బ-తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్, పలిమెల మండలాల పరిధి అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సోమవారం వడ దెబ్బ-తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్య క్రమం చేపట్టారు. ఉదయం వేళలో ఏవైనా పనులుంటే ప్రారంభించి మధ్యాహ్నం 12 గంటలలోపు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని అన్నారు. తప్పని సరి పరిస్థితుల్లో బయటకు వెళ్లవలసి వేస్తే తలకు టోపీ, టవల్,చేతి రుమాలు, ఉండాలని, తెల్లని లేదా లేత రంగు నూలు దుస్తులు ధరించాలన్నారు. మాంస హారం డ్రై ఫ్రై (వేపుళ్ళ) లాంటి ఆహార పదార్థాలు తినక పోవడం మంచిదన్నారు. తరుచు నీళ్లు ఎక్కువగా తాగుతూ ఉండాలన్నారు. కొబ్బరి బోండాలు,



నిమ్మరసం, జ్యూస్‌లు సేవించాలన్నారు. వడ దెబ్బకు గురి అయితే డీ హైడ్రెషన్ గురవుతారని అన్నారు. జ్వరం,తల నొప్పి, వాంతులు, విరేచనాలు, ఒకానొక సమయంలో స్పృహ కోల్పోయి మరణానికి దారి తీస్తుందన్నారు. డీ హైడ్రెషన్ అయిన వ్యక్తి దుస్తులను వదులు చేసి చల్లగా ఉన్న ప్రదేశంలో పడుకో పెట్టాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇచ్చిన ఓరల్ రీ హైడ్రెషన్ సొల్యూషన్ ద్రావణం తాగించాలన్నారు. అంగన్‌వాడి, పాఠశాలలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య సిబ్బంది వద్ద, హెల్త్ సెంటర్ల లో అందుబాటులో ఉంటాయని , గ్రామస్తులు వినియోగించుకోవాలన్నారు. గత నెల 11 నుండి 24 వరకు జరిగిన లెప్రసీ సర్వేలో గ్రామాల స్థాయిలో ఆశాలు నిర్వహించిన లెప్రసీ అనుమానితులుగా గుర్తించిన వారిని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశీలించి అవగాహన కల్పించాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ విజయ్ కుమార్, హెచ్ఈఓ మురళీధర్ రెడ్డి, పీఎంఓ మల్లయ్య, హెచ్‌ఏ సత్య నారాయణ, ఏఎన్ఎం సుజాత, శైలజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఏప్రిల్ 9, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలలో ఉగాది పండగ సంబరాలు

నవతెలంగాణ-దంతాలపల్లి



మండలంలోని వాల్య తండా గ్రామం లోని యూపీపీఎస్ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాలు ప్రధానోపాధ్యా యులు షేక్‌పాషా , ఎనమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా నూతన వస్త్రాలను ధరించి అందరిని అకట్టుకున్నారు. ఈ సంవత్సరం ఉగాది నుండి హిందువులకు నూతన సంవత్సరం శ్రీ క్రోది నామ సంవత్సరం ప్రారంభం కాబోతుంది. జీవితంలో కష్ట సుఖాలు బాధలు ఉంటాయి. ఈ ఉగాది మీ జీవితంలో సుఖ సంతోషాలు , సంపద ఆరోగ్యం అందివ్వడానికి ఉగాది పండుగ జరుపుకుంటారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్‌పాషా, ఎనమల శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

నవతెలంగాణ-గార్ల



సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జీనత్ కుమార్ స్పష్టం చేశారు. రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని స్దానిక రక్షక భట నిలయంలో సోమవారం వివిధ మతాలకు చెందిన వారికి అవగాహన సరస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఉగాది, రంజాన్ తదితర పండుగలను హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు మతసామరస్యానికి ప్రతీకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌గంగావత్ లక్ష్మణ్ నాయక్, షపి, ఎస్‌కె.బుడాన్, నరసింహారావు, ఎ.రాములు ఉన్నారు.

ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలి

నవతెలంగాణ-మరిపెడ

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలని ఎలాంటి ఒత్తులకు తలగకుండా ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని ఏపీఎం బానోతు రాములు నాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక వెలుగు ఆఫీస్ నుండి ప్రారంభమైన ఓటరు అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గ మండల సమైక్య సంఘం సీసీలు రుక్మిణి, బి శ్రీనివాస్, మంగమ్మ, జానీ మియా, చందులాల్, నాగిరెడ్డి, మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు చంద కరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, మండల సమైక్య ఈసీ సభ్యులు వివోలు పాల్గొన్నారు.

జనవికాస సంస్థ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మరిపెడ

జన వికాస సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని మరిపెడ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల దానం ద్వారా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా వారు నిర్వహించే చలివేంద్రానికి దాతగానేను కూడా వారితో భాగస్వామ్యం అవుతూ సేవ చేస్తున్నానని ఆయన తెలిపారు. వేసవికాలంలో ఎండల తిరిగి వచ్చే వారికి దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జలవికాస సంస్థ ప్రతినిధులు సుకన్య, మహాలక్ష్మి, స్వర్ణలత, స్వరూప రాణి, గ్రామాలకు చెందిన మహిళలు శ్రీలక్ష్మి, పద్మ, శోభ, వినోద, ప్రమీల, వెంకటమ్మ, గ్రామస్తులు ఉన్నారు.

అమావాస్య అన్నదానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మార్వాడి సత్రం ఆవరణలో అమావాస్య సందర్భంగా వికాస తరంగిణి 32వ శాఖ వారు మహోన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ని వికాస తరంగిణి ఆధ్వర్యంలో వ్యాపారి ఓం నారాయణ శాలువాతో సన్మానించారు. ఈ మహోన్నదాన్న కార్యక్రమానికి వికాస తరంగిణి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

పాలకుల భవిష్యత్తును తేల్చే ఓటు హక్కు ప్రతి ఓటర్ కు వజ్రాయుధంతో పనిచేస్తుందని ఎంపీఓ యాకయ్య, ఏపీఎం పాపయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు కల్పించబడిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల, మహిళలు, అంగన్వాడి టీచర్లు తదితరులున్నారు

విద్యను అందిచటం ప్రభుత్వ సామజిక బాధ్యత : హరగోపాల్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా సిబ్బంది సెనెట్‌హాల్‌లో విశ్రాంత బోధనా సిబ్బంది సంఘ అధ్యక్షులు ఆచార్య ఎ.సదానందం అధ్యక్షతన నిర్వహించిన 'స్టేటస్ అండ్ స్ట్రెంగ్తెనింగ్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ' అనే అంశం పై నిర్వహించిన సింపోజియంలో ప్రసంగించారు. ప్రభుత్వాలు మారినా విద్యకు బడ్జెట్ పెరగట్లేదు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. యూజీసీ నిధులు కూడా బాగా తగ్గినవి అన్నారు, పరిశోధన, ప్రాజెక్టలకు నిధులు లేమి చాల ఉందన్నారు. విద్య ప్రైవేటు, వాణిజ్య పరం కావటం తో తరువాత తరం వారు కూడా సేవా దక్పదం పోయి వాణిజ్య పరంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. విశ్రాంత ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య కోదండరామ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్నా కమిటీ లు వివరించారు, ప్రపంచ బ్యాంకు నిబంధనల మేరకు విద్య ప్రైవేటు అయింది అన్నారు, పోటీని తట్టుకొవటానికి ప్రభుత్వ విద్యాసంస్థలు ఉండాలి అన్నారు. తెలంగాణా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణాలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో లో పెంపు ఉంది అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో 99 కళాశాలలు న్యాక్ గ్రేడింగ్ పొందాయన్నారు. దేశం లోనే బెస్ట్ ప్రాక్టీసు గా దోస్త్ ఉంది అన్నారు. అన్నికళాశాలలు రూల్ అఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యలక్ష్యం విద్యార్థి వికాసం, ఉపాది, ఆత్మవిశ్వాసం కావాలి అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి విద్య పై చాలకమిటీలు వచ్చాయని కానీ స్పష్టత కరువైంది అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్రభారతం లో గుణాత్మక విద్య అందించలేకపోతున్నారు అన్నారు, బడ్జెట్ కుడా చాల తక్కువఉందిఅన్నారు,యూనివర్సిటీ లు క్రాస్ రోడ్ లో ఉన్నాయి అన్నారు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విశ్రాంత చైర్మన్ ఆచార్య సుఖదేవ్ తోరాట్ జూమ్ లో మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ లో బడ్జెట్ లో కోత చాల ఉంది అన్నారు, పరిశోధనలు, ప్రాజెక్ట్ లకు నిధులు ఇవటం లేదు అన్నారు.

గతంలో చూసుకుంటే నిధులు విడుదల చాల ఉంది అన్నారు. తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు అధ్యక్షులు డాక్టర్, మోహన్ రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు స్టూడెంట్ కేంద్రం గా ఉండాలి అని, జీడీపీ లో పెద్ద మొత్తం కేటైంచాలి అని, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇవ్వాలి అన్ని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి కొనసాగాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా ఉన్నత విద్యా మండలి పూర్వపు అధ్యక్షులు ఆచార్య టి.పాపి రెడ్డి, ఆచార్య కే.వెంకటనారాయణ తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, ఒప్పంద అధ్యాపకులు, పార్ట్ టైం అధ్యాపకులు విశ్రాంత బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్‌ఓ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల విజయ దుందుభి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఐఎన్‌టిఎస్‌ఓ పరీక్షలో (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ అర్గనైజేషన్) శ్రీ చైతన్య టెక్నో స్కూ ల్ విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మెరిట్ సర్టిఫికెట్లు బహుమతులు గోల్డ్‌మెడలు అందజేసి మాట్లాడారు. బాల్యం నుంచే సరైన పట్టుదలతో లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం శ్రమించి తప్పకుండా విజయం సాధించాలని ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఫిబ్రవరి 2024 మాసంలో జరిగిన ఐఎన్‌టిఎస్‌ఓ సెకండ్ లెవెల్ పరీక్షలో 524 మంది విద్యార్థులు హాజరవుగా అందులో 437 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించి, ఆలిండియా లెవెల్ లో మొదటి, రెండవ, మూడవ మరియు రెండు ఐదవ బహుమతులు సాధించి నట్లు తెలిపారు అంతే కాకుండా 41 మంది విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజులతో పాటు, 81 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి మహబూబాబాద్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు అన్నారు.

బాహ్య ప్రపంచంలో జరిగే ప్రతి పోటీ పరీక్షకు శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎప్పుడూ కృషి చేస్తుందని, దానికి ఖచ్చితమైన నిదర్శనమే ఈ ఫలితాలు నిరూపించాయని తెలియజేశారు. ఐఎన్‌టిఎస్‌ఓ లో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు 437 మంది విద్యార్థులు వారి ప్రతిభను చాటడంలో కతకతులయ్యారని తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ పరీక్షలో మొదటి బహుమతి ఏడవ తరగతి చదువుతున్నకొలిశెట్టి హర్షిత లెనోవో టాబ్ ను, రెండవ బహుమతి నాలుగో తరగతి చదువుతున్న అంబటి దామిని స్మార్ట్ వాచ్, మూడో బహుమతి మరిపాల భార్గవి ఎలక్ట్రానిక్ గడియారాన్ని, ఐదవ బహుమతిగా గొట్టిముక్క వర్షిత ఆరవ తరగతి అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న దాస్యం సెరీనా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, సీ ఇన్చార్జ్ ఎస్విఆర్ ప్రైమరీ ఇంచార్జ్ రఫత్ , రాధా మేడం , ఏవో సుధాకర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న గౌడ్ అందజేశారు ఇటీవల కాలంలో మండలంలోని కర్కాల గ్రామానికి చెందిన దోనుక నగేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ అవసరాల కోసం 50 కేజీల బియ్యాన్ని నగదును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా బాధిత కుటుంబాలకు నిరంతరం గా ఆర్థిక సహాయం చేస్తున్నట్లు సోమన్న తెలిపారు ఈ కార్యక్రమంలో రజిత మహేందర్ తంగిల్లపల్లి నరేష్ పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో సత్తాచాటిన అమీనా

ఎల్కతుర్తి : కిక్ బాక్సింగ్లో చెందిన అమీనా అనే అమ్మాయి జిల్లా పోటీల్లో ప్రథమ బహుమతి పొంది 2024 ఛాంపియన్‌షిప్ గెలిచి బంగారు పథకం సాధించింది. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.


పోలీసుల ఎదుట డిజే నిర్వహకుల బైండోవర్

గార్ల : మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై జీనత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డిజే సౌండ్ సిస్టమ్ నిర్వహకులను సోమవారం పోలీసుల ఎదుట ముందస్తు గా బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు,సమావేశాలు, ర్యాలీ లకు అనుమతులు లేవని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు జారీ చేశారని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బైండోవర్ అయిన వారిలో భూక్య సుధీర్,బోడ శ్రీకాంత్, వాంకుడోత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

ఉగాది, రంజాన్‌లను ప్రశాంతంగా జరుపుకోవాలి

బయ్యారం : ఉగాది, రంజాన్ పండుగలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ట్రైనీ ఐపీఎస్ చేతన్ ప్రజలకు సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న ఉగాది, రంజాన్ పండుగలను ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండగ వాతావరణం లో ఎలాంటి చట్ట విరుద్ధ పనులు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మౌలానా, గ్రామస్తులు పాల్గొన్నారు.





మంత్రి సీతక్కకు ఉగాది శుభాకాంక్షలు

బీరెల్లి మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు బెజ్జూరి శ్రీనివాస్



నవతెలంగాణ - తాడ్వాయి

మంత్రి సీతక్కకు బీరెల్లి గ్రామ ప్రజులు, ములుగు జిల్లా ప్రజల తరపున బీరెల్లి మాజీ సర్పంచ్, ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు బెజ్జూరి శ్రీనివాస్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల ప్రజలకు మంత్రి ధనసరి సీతక్క సేవలు అభినందినీయమని అన్నారు. అణగారిన ప్రజలు చైతన్యం కోసం రాజకీయాల్లో చేరడానికి ముందు 15 ఏళ్లుగా నక్సలైట్ గా అజ్ఞాతవాసం గడిపిన మాజీ నక్సలైట్ నాయకురాలు ధనసరి అనసూయ అలియాస్ సీతక్క అన్నారు. సుమారు 15 ఏళ్ల పాటు నక్సలైట్ ఉద్యమంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేశారని, అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా మంత్రిగా అంచలంచలుగా ఎదిగారని కొనియాడారు. మంత్రి సీతక్క బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సేవ చేయాలని రాష్ట్ర, దేశ స్థాయిలోనే ఆమె రాజకీయాల్లో అందిపుచ్చుకోవాలని కోరారు.














































Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.